# మొబైల్ ఫోన్లు తిరిగి రాబట్టడం కోసం ప్రత్యేక బృందం ఏర్పాటు

- జిల్లాలో బాధితులు పోగొట్టు కున్న, చోరికి గురైన 117 మొ బైల్ ఫోన్లు (దాదాపు 18 లక్షల విలువ) తిరిగి బాధితులకు
- మొబైల్ ఫోన్ పోయిందా సీఈ ఐఆర్‌లో ఫిర్యాదు చేయాలి
- జిల్లాలో ఇప్పటివరకు 1150 మొబైల్ ఫోన్లు బాధితులకు తిరిగి అందజేత
- నెల రోజుల వ్యవధిలో 117 మొబైల్ ఫోన్లు తిరిగి సంపా దించిన బృందం
- మొబైల్ దుకాణాలు, మొబైల్ రిపేరింగ్ దుకాణాలలో యజమానుల అనుమతి లేకుండా మొబైల్ ఫోన్ లు కొనరాదు
- హర్షం వ్యక్తం చేసిన యువత జిల్లా ఎస్పీకి కృతజ్ఞతలు తెలిపిన బాధితులు
- జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్




5లో



ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం
ఆదిలాబాద్
మంచిర్యాల-కుమరం భీం-నిర్మల్
శనివారం 8-11-2025 | పేజీలు: 13

# ఆర్ఎంపీల ఇష్టరాజ్యం

## ప్రజల ప్రాణాలతో ఆటలు!

### అనుమతులు లేని క్లినిక్లపై చర్యలు తీసుకోవాలని డిమాండ్

### డివైఎఫ్ఐ, కె.వి.పి.ఎస్ ఆధ్వర్యంలో కలెక్టర్‌కి వినతి సమర్పణ

కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లాలోని పలు మండలాలు, గ్రామాల్లో వైద్య రంగం పేరుతో జరుగుతున్న అక్రమాలు ఇప్పుడు ఆందోళనకర స్థాయికి చేరాయి. ఆర్ఎంపి, పి.ఎం.పి పేరుతో నడుస్తున్న అనధికారిక క్లినిక్లు గ్రామాగ్రామానికి వ్యాపించి ప్రజల ప్రాణాలతో చెలగాటమాడుతున్నాయి. తగిన విద్యార్హతలు, అనుమతులు లేకుండా వైద్య వ్యాపారం సాగిస్తూ ప్రజల ఆరోగ్యాన్ని పణంగా పెడుతున్నారని డివైఎఫ్ఐ, కెవిపిఎస్ నాయకులు మండిపడ్డారు. డివైఎఫ్ఐ, కె.వి.పి.ఎస్ ప్రజా సంఘాల ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ కార్యాలయం ఎదుట శుక్రవారం నిరసన కార్యక్రమం నిర్వహించారు. అనంతరం కలెక్టర్ ఏవో గారికి వినతి పత్రం సమర్పించారు.

ప్రజా జ్యోతి క్రైమ్ రిపోర్టర్ నవంబర్ 7

7లో





2లో

## ఆడెల్లి శ్రీ మహా పోచమ్మ అమ్మవారిని దర్శించుకున్న కలెక్టర్

- అమ్మవారి దర్శనానికి వచ్చిన కలెక్టర్ కు ఆలయ పండితులు, అధికారుల ఘన స్వాగతం
- ఆలయంలో కలెక్టర్ ప్రత్యేక పూజలు. అర్చకులు అమ్మవారి ఆశీర్వచనాలు
- అమ్మవారి కృపాకటాక్షాలు ప్రజలందరిపై ఉండాలి భక్తులందరూ భక్తిశ్రద్ధలతో అమ్మవారికి పూజలు నిర్వహించాలి : కలెక్టర్ అభిలాష అభినవ్



3లో

## ఘనంగా వందే మాతరం గీతం 150 ఏళ్ల వేడుకలు

కలెక్టరేట్‌లో సామూహిక గీతా లాపన

జాతీయ గేయం దేశభక్తికిప్రతీక జిల్లా కలెక్టర్ రాజార్షి షా

# లంకల గెలుపు కోసం రితేష్ రాథోడ్ పట్టు





**నిర్మల్ జిల్లా ప్రతినిధి ,నవంబర్ 7 ,( ప్రజాజ్యోతి ):** జూబ్లీహిల్స్ బీజేపీ అభ్యర్థి లంకల దీపక్ రెడ్డి గెలుపే లక్ష్యంగా రితేష్ రాథోడ్ ఉడుం పట్టుతో వ్యవహరిస్తున్నారు. గత 20 రోజులుగా ఎర్రగడ్డ డివిజన్ పరిధిలోనీ బూత్ లలో ప్రత్యేక సమావేశాలు నిర్వహించి, కార్యకర్తలను సమాయత్తం చేశారు. పార్టీ అధినేతలతో అభ్యర్థి లంకల దీపక్ రెడ్డి తో ఎప్పటి కప్పుడు ఎన్నికల సరళిపై సమాచారం చేరవేస్తూ,పక్కా ప్రణాళికలతో కార్నర్ మీటింగ్ లు,రోడ్ షోలు నిర్వహించి,కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి,బండి సంజయ్ ,రాష్ట్ర అధ్యక్షులు రాంచందర్ రావు దృష్టిని ఆకర్షించారు.అలాగే ఎన్నికలు సమీపిస్తున్న నేపథ్యంలో రాథోడ్ రితేష్ ఖానాపూర్ అసెంబ్లీ కమల దండును రంగంలోకి దించి, రెండు రోజులుగా ఇంటింటి ప్రచారం చేస్తున్నారు. శుక్రవారం సాయంత్రం ఎర్రగడ్డ డివిజన్ పరిధిలోనీ బూత్ నెంబర్ 75,వికాస్ పూరి నగర్ కాలనీలో ఖానాపూర్ అసెంబ్లీ నాయ కులతో కలిసి ఇంటింటి ప్రచారం నిర్వహించారు.బీజేపీ అభ్యర్థి లంకల దీపక్ రెడ్డిని గెలిపించాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

# ఆడెల్లి శ్రీ మహా పోచమ్మ అమ్మవారిని దర్శించుకున్న కలెక్టర్





**నిర్మల్ జిల్లా ప్రతినిధి ,నవంబర్ 7 ,( ప్రజాజ్యోతి ):** ఆడెల్లి శ్రీ మహా పోచమ్మ అమ్మవారిని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్, శుక్రవారం దర్శించుకున్నారు. ఆడెల్లి నూతన దేవాలయ ప్రారంభోత్సవం, పోచమ్మ అమ్మవారి విగ్రహ పునః ప్రతిష్టాపన వేడుకల సందర్భంగా కలెక్టర్ అమ్మవారిని దర్శించుకున్నారు. ఆలయానికి వచ్చిన కలెక్టర్ కు ఆలయ పండితులు, అధికారులు స్వాగతం పలికారు. నూతన ఆలయంలో కలెక్టర్ ప్రత్యేక పూజలు చేశారు. అర్చకులు అమ్మవారి ఆశీర్వచనాలు, మంగళహారతులు, తీర్థప్రసాదాలు కలెక్టర్ కు అందజేశారు. శాలువాతో సన్మానించారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ, సర్వాంగ సుందరంగా నూతన ఆలయం ప్రారంభించుకొని, అమ్మవారి కొత్త విగ్రహాన్ని ప్రతిష్ఠించుకోవడం ఎంతో సంతోషకరమైన విషయమని అన్నారు. అమ్మవారి కృపాకటాక్షాలు ప్రజలందరిపై ఉండాలని కోరారు. భక్తులందరూ భక్తిశ్రద్ధలతో అమ్మవారికి పూజలు నిర్వహించాలని చెప్పారు. భక్తులకు ఎటువంటి ఇబ్బందులు కలుగకుండా పర్యవేక్షించాలని అధికారులను ఆదేశించారు.అమ్మవారిని దర్శించుకున్న వారిలో అదనపు కలెక్టర్ (రెవెన్యూ) కిషోర్ కుమార్ తహసిల్దార్ సంధ్యారాణి, ఎంపీడీవో లక్ష్మీకాంత్ రావు, ఆలయ కమిటీ చైర్మన్ భోజా గౌడ్, ఈవో భూమయ్య, ఇతర అధికారులు, సిబ్బంది, తదితరులు ఉన్నారు.

## జూబ్లీహిల్స్ ఉపఎన్నికల్లో మీనాక్షి నటరాజన్‌తో కలిసి ప్రచారం చేసిన ఆత్రం సుగుణక్క

**ఆదిలాబాద్ బ్యూరో, నవంబర్ 7, (ప్రజా జ్యోతి):** జూబ్లీహిల్స్ ఉపఎన్నికల్లో కాం గ్రెస్ పార్టీ అభ్యర్థి నవీన్ యాద వ్ గెలుపే లక్ష్యంగా టీపీసీసీ ఉపాధ్యక్షురాలు, ఆదిలాబాద్ పార్లమెంట్ ఇంచార్జ్ ఆత్రం సు గుణక్క శుక్రవారం రాజీవ్ నగ ర్, గంగానగర్, కార్మిక నగర్ ప్రాంతాల్లో ముమ్మర ప్రచారం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆమెతో పాటు తెలంగాణ రా ష్ట్ర కాంగ్రెస్ వ్యవహారాల ఇన్ చార్జ్ మీనాక్షి నటరాజన్ పాల్గొ న్నారు. ఇద్దరూ కలిసి శ్రీరామ్ నగర్ లో గడప గడప కు తిరు గుతూ ప్రజలతో సమావేశమ య్యారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్ర భుత్వం అమలు చేస్తున్న గృ హలక్ష్మి, చెయూత, రైతు భరో సా, విద్యాభివృద్ధి వంటి పథకా లను వివరించారు. ప్రజల మ ద్దతుతో జూబ్లీహిల్స్ నియోజక వర్గంలో అభివృద్ధి పనులు వేగవంతం చేయగలమని, ప్రతి కుటుంబం వరకు సంక్షేమం చేర్చ డమే కాంగ్రెస్ లక్ష్యమని సుగుణక్క పేర్కొన్నారు.హస్తం గుర్తు కు ఓటు వేసి నవీన్ యాదవ్ ను భారీ మెజారిటీతో గెలిపించాలని ఆమె విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా మీనాక్షి నట రాజన్ మాట్లాడుతూ ప్రతి ఓ టరిని ప్రత్యక్షంగా కలసి కాంగ్రెస్ ప్రభుత్వ అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను



వివరించాలని పార్టీ శ్రేణులకు సూచించారు. ప్రజలతో అనుబంధం కలిగి ఉండటం ద్వారానే పార్టీ బలం పెరుగుతుందని ఆమె అన్నా రు. ఈ ప్రచార కార్యక్రమంలో పార్టీ సీనియర్ నాయకులు, కా ర్యకర్తలు, మహిళా నాయకు లు, యువజన కాంగ్రెస్ నాయ కులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నా రు.



## విద్యార్థినులు మానసికంగా దృఢంగా ఉండాలి డా.,సురేష్

**సారంగాపూర్, నవంబర్ 07,ప్రజా జ్యోతి:** తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల జూం పాఠశాల విద్యార్థినిలలో మానసిక ఒత్తిడి తగ్గించడం కొరకు సైక్రియాటిస్ట్ డాక్టర్ సురేష్ విద్యార్థినిలకు కౌన్సిలింగ్ ఇచ్చారని, సమస్యలున్న కొందరి విద్యార్థినులకు ప్రత్యేకంగా కౌన్సిలింగ్ తీసుకున్నారని పాఠశాల సిబ్బంది తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు విద్యార్థినులు ఉన్నారు.

# ఎంపీడీవో కార్యాలయంలో సామూహిక వందేమాతర గీతం



**ఖానాపూర్ నవంబర్ 7 (ప్రజా జ్యోతి) :** స్వతంత్ర పోరాట స్ఫూర్తి గీతం ఉద్యమానికి మనోబలం తెచ్చిన శబ్దతరంగం ఈ ఏడు నవంబర్ 7కు 150 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా నిర్మల్ జిల్లా ఖానాపూర్ మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఎంపీడీవో రమాకాంత్ ఆధ్వర్యంలో శుక్రవారం ఉదయం వందేమాతరం గీతాన్ని ఆలపించారు ఈ కార్యక్రమంలో ఎంఈఓ సంధ్య ఎంపీ ఓ రత్నాకర్ రావు మిషన్ భగీరథ, హౌసింగ్ ఐసిడిఎస్ సిడిపిఓ,మండల పరిషత్ సిబ్బందితోపాటు బాలికల పాఠశాల ప్రధాన ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు విద్యార్థులు హాజరై సామూహికంగా వందేమాతర గీతాన్ని ఆలపించారు

# తాసిల్దార్ కార్యాలయంలో సామూహిక వందేమాతర గీతం

**ఖానాపూర్ నవంబర్ 7( ప్రజా జ్యోతి) :** ఖానాపూర్ మండలం తాసిల్ కార్యాలయంలో ఎమ్మార్వో సుజాత రెడ్డి ఆధ్వర్యంలో కార్యాలయంలోని ఉద్యోగులు సిబ్బంది సామూహికంగా వందేమాతర గీతాన్ని శుక్రవారం ఆలపించారు నవంబర్ 7కు 150 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా గీతాన్ని ప్రభుత్వపరంగా ఆలపించాలన్న ఆదేశాలతో దేశభక్తి పెంపొందేల వందేమాతర గీతం ఆలపించారు



# ఘణంగా వందే మాతరం గీతం 150 ఏళ్ల వేడుకలు





**ఆదిలాబాద్ బ్యూరో, నవంబర్ 7, (ప్రజా జ్యోతి):** జాతీయ గేయం "వందే మా తరం" రచించి 150 సంవత్స రాలు పూర్తయిన సందర్భంగా, కలెక్టరేట్‌లో శుక్రవారం ఉద యం ఘనంగా సామూహిక గీతాలాపన కార్యక్రమం నిర్వ హించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ రాజార్షి షా పాల్గొ ని అధికారులతో కలిసి వందే మాతరం గీతాన్ని ఆల పించా రు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, "వందే మాత రం" భారత స్వాతంత్ర్య ఉద్య మానికి ఆత్మలాంటిదని, స్వా తంత్ర్య సమరయోధుల్లో దేశ భక్తిని జ్వాలంతం చేసిన గీత మిదేనని పేర్కొన్నారు. దేశ చరిత్రలో వందే మాతరం గీతం ప్రాధాన్యత అపారమైందని, ప్రతి భారతీయుడి హృదయం లో దేశాభిమానాన్ని మేల్కొలి పిన శక్తి ఈ గీతమే అన్నారు. రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేర కు రాష్ట్రవ్యాప్తంగా వందే మా తరం సామూహిక గీతాలాపన కార్యక్రమం నిర్వహించబడిం దని కలెక్టర్ వివరించారు. ఈ సందర్భంగా జిల్లా వ్యాప్తంగా ఉన్న ప్రభుత్వకార్యాలయాలు, విద్యాసంస్థలు, వివిధ సంస్థల్లో అధికారులు, సిబ్బంది సామూ హికంగా పాల్గొని వందే మాతరం గీతాన్ని ఆల పించారని తెలిపారు. మహాకవి శ్రీ బంకిమ్ చంద్ర ఛటర్జీ భారతీయ సం స్కృతికి చేసిన సేవలు చిరస్మ రణీయమని కలెక్టర్ కీర్తించా రు. ఈ గీతం ప్రతి పౌరుడిలో దేశభక్తి భావాన్ని మరింతగా పెంపొందించడంలో కీలక పాత్ర పోషిస్తుందని అన్నారు. ఈ కా ర్యక్రమంలో అదనపు కలెక్టర్లు రాజేశ్వర్, శ్యామల దేవి, శిక్షణ కలెక్టర్ సలోని చాబ్రా, ఆర్డీఓ స్ర వంతి, వివిధ శాఖల అధికారు లు, సిబ్బంది, విద్యార్థులు, పాల్గొన్నారు.



## అడెల్లి మహాపోచమ్మ ను దర్శించుకున్న కాంగ్రెస్ పార్టీ డీసీసీ అధ్యక్షులు

**సారంగాపూర్, నవంబర్, 07,ప్రజా జ్యోతి:** నిర్మల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కుచాడి శ్రీ హరి రావు శ్రీ మహా పుణ్యక్షేత్రం అయినా అడెల్లి పోచమ్మ అమ్మవారి కి ప్రత్యేక పూజలు చేసి మొక్కులు చెల్లించు కున్నారు. ఆయనతో అడెల్లి దేవాలయ చేర్మెన్ సింగం భోజగౌడ్ నిర్మల్ మాజీ మున్సిపల్ చైర్మన్ అప్పల మహేష్, మాజీ డీసీఎంస్ చైర్మన్ అయిరా నారాయణరెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ అబ్దుల్ ఆది,మాజీ ఎంపీపీ అట్లా మహిపాల్ రెడ్డి,కాంగ్రెస్ పార్టీ మండల్ అధ్యక్షులు బొల్లోజీ నర్సయ్య, మాజీ మార్కెట్ చైర్మన్ దశరథ్ రాజేశ్వర్,రాజ్ మమ్మద్, మాజీ అడెల్లి చేర్మెన్స్ శ్రీనివాస్ రెడ్డి,ఉట్ల రాజేశ్వర్, ఐటీ చందు, నాయకులు వంగ భూమారెడ్డి, సత్యం,ముత్యంరెడ్డి, విలాస్,



డీలర్ నారాయణ రెడ్డి,ఓలత్రి నారాయణరెడ్డి, పిల్లి నాగయ్య, తదితరులు దర్శించుకున్నారు.

## శంషాబాద్ ఎయిర్ పోర్టులో మంత్రి సీతక్కకు ఘన స్వాగ తం పలికిన ఆత్రం సుగుణక్క

**ఆదిలాబాద్ బ్యూరో, నవంబర్ 7, (ప్రజా జ్యోతి):** నెదర్లాండ్ దేశంలో నిర్వహించి న అంతర్జాతీయ మహిళా సా ధి కారత సమ్మిట్‌లో పాల్గొని, తెలంగాణ రాష్ట్రం తరఫున ప్రాతినిధ్యం వహించిన రాష్ట్ర మంత్రి సీతక్క గురువారం ఉ దయం హైదరాబాద్ చేరు కు న్నారు. ఈ సందర్భంగా శంషా బాద్ విమానాశ్రయంలో మంత్రి సీతక్క కు ఘన స్వాగతం ల భించింది. టీపీసీసీ ఉపాధ్యక్షు రాలు, ఆదిలాబాద్ పార్లమెంట్ ఇన్‌చార్జ్ ఆత్రం సుగుణక్క, జీ సీసీ చైర్మన్ కొట్నాక తిరుపతి మంత్రికి శాలువా కప్పి, పూల బొకే అందించి ఘణ స్వాగతం పలుకుతూ సన్మానం చేశారు. ఈ సందర్భంగా సుగుణక్క మాట్లాడుతూ"మహిళా సాధి కారత" అనే అంశంపై ప్రపంచ వేదికపై మన రాష్ట్ర ప్రతినిధిగా సీతక్క పాల్గొనడం తెలంగాణ కు గర్వకారణం అని అన్నారు. గ్రామీణ మహిళల జీవితాల్లో మార్పు తేవడానికి ఆమె చేస్తు న్న కృషి ప్రతి మహిళకు స్ఫూ ర్తి దాయకం అన్నారు. ఇలాంటి నాయకులు ఉన్నందు వల్లే తె లంగాణ మహిళలు ధైర్యంగా ముందుకు సాగు తున్నారని పేర్కొన్నారు. సమాజంలోని అ న్ని వర్గాల మహిళలకు సమా న అవకాశాలు కల్పించడం ప ట్ల కాంగ్రెస్ పార్టీ ఎల్లప్పుడూ క ట్టుబడి ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు కాంగ్రె స్ పార్టీ నాయకులు, కార్యకర్త లు తదితరులు పాల్గొని సీత క్కకు ఘన స్వాగతం పలికా రు.



# ఈనెల 15న స్పెషల్ లోక్ అదాలత్

**లోక్ అదాలత్ ద్వారా చిన్నచిన్న కేసులు, అంతగా తీవ్రం కానీ లా అండ్ ఆర్డర్ కేసులు, క్రిమినల్ కేసులకు త్వరిత న్యాయం**

**ప్రతి పోలీస్ స్టేషన్ స్థాయిలో కేసుల పరిశీలన**

**జిల్లా ఎస్పీ డా.జి.జానకి షర్మిల**



**నిర్మల్ జిల్లా ప్రతినిధి ,నవంబర్ 7 ,( ప్రజాజ్యోతి):** నవంబర్ 15న జరగనున్న స్పెషల్ లోక్ అదాలత్ సందర్భంగా, కక్షిదారులు తమ కేసులను పరిష్కరించుకునే ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని జిల్లా ఎస్పీ డా. జి. జానకి షర్మిల విజ్ఞప్తి చేశారు. స్పెషల్ లోక్ అదాలత్‌లో మైనర్ కేసులు, అంతగా తీవ్రం కానీ లా అండ్ ఆర్డర్ కేసులు, క్రిమినల్ కేసులు పరిష్కరించబడతాయని తెలిపారు. ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని తమపై ఉన్న కేసులను పరిష్కరించుకోవాలని జిల్లా ఎస్పీ తెలిపారు.

# ఎంపీడీఓని కలిసిన చెప్రాల గ్రామస్తులు



**ఆదిలాబాద్ టౌన్ నవంబర్ 7 ( ప్రజాజ్యోతి) :** ఆదిలాబాద్ జిల్లా బేల మండలం చెప్రాల గ్రామస్తులు బేల మండల ఎంపీడీఓ గా నూతనంగా బాధ్యతలు స్వీకరించిన ఆంజనేయులు గారిని మొదటి సారిగా మర్యాదపూర్వకం గా కలిసారు. పలు అభివృద్ధి కార్యక్రమాల గురించి మాట్లాడారు. దానికి ఎంపీడీవో సానుకూలంగా స్పందించి సమస్యలను పరిష్కరించేల కృషి చేస్తానన్నారు. కలిసిన వారిలో సావాపురే హేమంత్ పాటిల్, టాక్రె సాగర్, నాకతె శాలిక్ రావు, బోయర్ రామారావు, మంచాల్ వార్ ముత్తన్న, బల్దే ఆశన్న పాల్గొన్నారు.

# జూబ్లీహిల్స్‌లో ఖానాపూర్ బిజెపి నాయకుల ప్రచారం

**ఖానాపూర్ నవంబర్ 7( ప్రజా జ్యోతి ):** జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో ఖానాపూర్ నియోజకవర్గానికి చెందిన బిజెపి నాయకులు శుక్రవారం వాడవాడలో ప్రచారం నిర్వహించారు కేంద్ర ,రాష్ట్ర మంత్రులు ,రాష్ట్రంలోని అన్ని నియోజకవర్గాల బీజేపీ నేతలను జూబ్లీహిల్స్ నియోజకవర్గం లో దండుగా కదిలారు నిర్మల్ జిల్లా అధ్యక్షులు రితేష్ రాథోడ్ తోపాటు ఖానాపూర్ అసెంబ్లీ బీజేపీ నాయకులను ఎర్రగడ్డ డివిజన్ పరిధిలోనీ శక్తి కేంద్ర కో ఆర్డినేటర్ గా బాధ్యతలు తీసుకున్న ప్రాంతంలో గెలుపే లక్ష్యంగా సాగుతున్నారు యూసఫ్ గూడ లో ఇంటింటింటి ప్రచారం నిర్వహించారు.బీజేపీ అభ్యర్థి లంకల దీపక్ రెడ్డి నీ గెలిపించాలని అక్కడి ప్రజలకు విజ్ఞప్తి చేశారు.



# దళిత భూములపై వీడీసీ దౌర్జన్యం

**అంబేద్కర్ యువజన సంఘం దేవొళ్ళ మధుకర్ నిలదీత**



**సోన్, నవంబర్ 07(ప్రజా జ్యోతి):** సోన్ మండలంలోని పాక్ పట్ల గ్రామంలో వీడీసీ దౌర్జన్యంగా దళిత భూములను ఆక్రమించి రోడ్డు నిర్మాణం చేస్తూ దళితులను అణిచివేస్తున్నారని, దీనిపై నిర్మల్ జిల్లా అంబేద్కర్ యువజన సంఘం సభ్యులు దళితులకు అండగా నిలబడగా, వారిపై అక్రమ కేసులు పెట్టి వేధిస్తున్నారని, వీడీసీ ఆగడాలపై దేవొళ్ళ మధుకర్ వీడిసి సభ్యులను నిలదీశారు. దళితుల పట్ల దురుసుగా ప్రవర్తిస్తే ఊరుకునేది లేదని, నాయకుల పై పెట్టిన అక్రమ కేసులను వెంటనే తొలగించాలని, లేదంటే రాష్ట్రవ్యాప్తంగా తీసుకెళ్తామని వీడిసిని రద్దుచేసి దళిత భూములను వారికి అప్పగించాలని డిమాండ్ చేశారు.

# ఎమ్మెల్యే ఆదేశాల మేరకు సీఎంఆర్ ఎఫ్ చెక్కుల పంపిణీ



**ఖానాపూర్ నవంబర్ 7 (ప్రజా జ్యోతి ):** ఖానాపూర్ శాసనసభ్యులు వెడ్మా బొజ్జు పటేల్ ఆదేశాల మేరకు 4లక్షల 5వెల 500 రూపాయల సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ చేసినట్లు కాంగ్రెస్ శ్రేణులుప్రకటనలో తెలిపారు కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు దోనికేని దయానంద్, పట్టణ అధ్యక్షులు నిమ్మల రమేష్, తాజా మాజీ మున్సిపల్ చైర్మన్ రాజురా సత్యం, అంకం రాజేందర్, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ కాదర్ల గంగా నర్సయ్యా, మైనార్టీ సెల్ పట్టణ అధ్యక్షులు షౌకత్ పాషా, బాధన కుర్తి గ్రామ కమిటీ అధ్యక్షులు సాగర్, నాయకులు మాసుల లక్ష్మీ రాజ్యం, గుడాల రాజన్న, శేషాద్రి, హరినారాయణ తదితరులు పాల్గొన్నారు అనారోగ్యం పాలే చికిత్స పొందిన పలువురు బాధితులకు ఖానాపూర్ పట్నం తో పాటు పలు గ్రామాల వ్యక్తులకు చెక్కులు పంపిణీ చేసినట్లు తెలిపారు

# ఎంపీడీవో కార్యాలయం ఆవరణలో సామూహిక వందేమాతర గీతం ఆలాపన

**లక్ష్మణ చాంద, నవంబర్7 (ప్రజా జ్యోతి ):** జాతీయ గీతం వందేమాతరానికి150 ఏళ్లు నిండిన సందర్భంగా మండలం లోని మండల ప్రజా పరిషత్ కార్యాలయం ఆవరణలో శుక్రవారం రోజున ఎంపీడీవో రాథోడ్ రాద ఆధ్వర్యంలో సామూహిక వందేమాతర గీతాన్ని ఆలపించారు. ఈ కార్యక్రమంలో మండల ప్రజా పరిషత్ సిబ్బంది, ఐకెపి సిబ్బంది, ఆరోగ్య సిబ్బంది, అంగన్వాడి సిబ్బంది పాల్గొన్నారు.



# విద్యార్థినుల ఆరోగ్య పరిరక్షణకు పటిష్ఠ చర్యలు చేపట్టాలి

**జిల్లా కలెక్టర్ రాజర్షి షా**



**ఆదిలాబాద్ బ్యూరో, నవంబర్ 7, (ప్రజా జ్యోతి):** జిల్లాలో విద్యార్థినుల ఆరోగ్య పరిరక్షణ, పాఠశాల హాజరు పెంపు దిశగా పటిష్ఠ చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ రాజర్షి షా అధికారులను ఆదేశించా రు.శుక్రవారం కలెక్టరేట్ సమా వేశ మందిరంలో జిల్లా స్థాయి మెన్స్ట్రువల్ హైజీన్ అవగా హన, శానిటరీ ప్యాడ్ల పంపిణీ, మహువా లడ్డూల సరఫరా త దితర అంశాలపై కలెక్టర్ సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడు తూ యౌవన దశలో ఉన్న బా లికలకు మెన్స్ట్రువల్ హైజీన్ పై సరైన అవగాహన కలిగితే వారు ఆరోగ్యవంతమైన జీవ నశైలిని అలవర్చుకుని పాఠశా లలకు నిరంతరంగా హాజరవు తారని పేర్కొన్నారు. జిల్లా వ్యా ప్తంగా విద్యార్థినులకు శానిటరీ ప్యాడ్లు పంపిణీ చేయడం, హై జీన్ విద్యా కార్యక్రమాలు నిర్వ హించడం, రక్తహీనతతో బాధ పడుతున్న విద్యార్థినులకు మందులు, పోషకాహారంగా మ హువా లడ్డూలు పంపిణీ చే యాలని సూచించారు. ప్రతి విద్యార్థిని ఆరోగ్యాన్ని పర్య వేక్షించేందుకు ప్రాథమిక ఆరో గ్య కేంద్రాల ద్వారా 100 శాతం హెల్త్ స్క్రీనింగ్ నిర్వహించాల ని, జిల్లా కేంద్రంలోని రిమ్స్ వై ద్యులు హెల్త్ చెకప్‌లు చేయా లని కలెక్టర్ సూచించారు. అద నంగా, ప్రతి నెలా విద్యార్థినుల ఆరోగ్య స్థితిపై సమీక్షలు నిర్వ హించి, ప్రతి విద్యార్థిని యొక్క హెల్త్ ప్రొఫైల్ సిద్ధం చేయాలని ఆదేశించారు. ఈ చర్యలతో బాలికలలో ఆరోగ్య చైతన్యం పెంపొందడమే కాకుండా వి ద్యా హాజరు శాతం కూడా గణ నీయంగా పెరుగుతుందని కలె క్టర్ ఆశాభావం వ్యక్తం చేశారు. జిల్లా విద్యా, వైద్య శాఖల స మన్వయంతో అమలవుతున్న చర్యలు విద్యార్థినుల ఆరోగ్య ప్రమాణాలను మెరుగు పరు స్తూ, హాజరు శాతం పెంచుతా యాన్నారు. ఈ సమావేశంలో స్థానిక సంస్థల అదనపు కలెక్ట ర్ రాజేశ్వర్, శిక్షణ కలెక్టర్ సలో నీ ఛాబ్ర, డీఎంహెచ్ఓ డా. న రేందర్ రాథోడ్, రిమ్స్ డైరెక్టర్ జైసింగ్ రాథోడ్, పాఠశాల హె డ్‌మాస్టర్లు, ఇతర శాఖాధికారు లు పాల్గొన్నారు.

# ఘణంగా కార్తీక మాసం వేడుకలు

**ఆదిలాబాద్ బ్యూరో, నవంబర్ 7, (ప్రజా జ్యోతి):** ఆదిలాబాద్ జిల్లా కేంద్రంలోని రామ్ నగర్‌లో గల విట్టలరు క్మిణీ ఆలయంలో కార్తీకమాసం ను పురస్కరించుకుని నిర్వ హించిన కాకడ హారతి సంద ర్భంగా శుక్రవారం నగర సం కీర్తన కార్యక్రమాన్ని నిర్వహిం చారు. కార్యక్రమానికి తెలంగాణ కిసాన్ కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బోరంచు శ్రీకాంత్ రెడ్డి హాజరై ఆలయంలో ప్రత్యే క పూజలు నిర్వహించారు. అ నంతరం ఆలయ కమిటీ ఆధ్వ ర్యంలో పెద్ద ఎత్తున అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించగా భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చి స్వామివారిని దర్శించుకు న్నారు

# హాకీ భారత క్రీడల గౌరవ చిహ్నం

**జిల్లా కలెక్టర్ రాజర్షి షా**

**ఆదిలాబాద్ బ్యూరో,నవంబర్ 7, (ప్రజా జ్యోతి):** హాకీ భారత క్రీడల గౌరవ చి హ్నం అని, యువత క్రీడలలో చురుకుగా పాల్గొనాలని ఆది లాబాద్ జిల్లా కలెక్టర్ రాజర్షి షా పిలుపు నిచ్చారు. దేశంలో హాకీ క్రీడ ప్రారంభమై 100 ఏ ళ్లు పూర్తైన సందర్భంగా స్థానిక ఇందిరా ప్రియదర్శిని క్రీడా ప్రాం గణంలో శతాబ్ది ఉత్సవాలు ఘనంగా నిర్వ హించారు. ఈ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ రా జర్షి షా ముఖ్య అతిథిగా హాజ రయ్యారు. ధ్యాన్ చంద్ విగ్ర హానికి కలెక్టర్ పూలమాల వే సి నివాళులర్పించిన అనంత రం "హాకీ ఇండియా శతాబ్ది లో గో"ను ఆవిష్కరించి క్రీడా పోటీ లను ప్రారంభించారు. ఈ సంద ర్భంగా కలెక్టర్ రాజర్షి షా మా ట్లాడుతూ, హాకీ భారత క్రీడల గౌరవ చిహ్నం. క్రమశిక్షణ, దేశ భక్తి, సమన్వయ భావన ను ప్రతిబింబించే ఆట అని తెలి పారు. యువత క్రీడలలో చురు కుగా పాల్గొని ఆరోగ్య వంత మైన సమాజ నిర్మాణంలో భా గస్వాములు కావాలని పిలుపు నిచ్చారు. జిల్లాలో క్రీడాభివృద్ధి కి ప్రభుత్వం అన్ని విధాల కృషి చేస్తోందని తెలిపారు. జిల్లాలో నూ హాకీ క్రీడలో పలువురు జా తీయ స్థాయిలో ప్రతిభ చాటిన ట్లు గుర్తుచేశారు. ప్రతిభావం తులైన క్రీడాకారులను గుర్తించి ప్రోత్స హిస్తామని అన్నారు. అనంతరం జిల్లా హాకీ అభివృద్ధికి విశేష కృషి చేసిన సీనియర్ హాకీ క్రీడాకారులను కలెక్టర్ శాలు వాలు కప్పి సన్మానించారు. ఈ కార్యక్రమంలో జిల్లా యువజ న, క్రీడాశాఖ అధికారి శ్రీనివా స్, హాకీ అసోసియేషన్ అధ్యక్షుడు గోవర్ధన్ రెడ్డి, ఏటిడిఓ ని హారిక, గిరిజన క్రీడల అధికారి పార్థసారథి, కోచ్‌లు, అధికారులు, క్రీడా పాఠశాల విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.



## ఆదిలాబాద్‌లో నేర్చుకోవడానికి, పని చేయడానికి విస్తారమైన అవకాశాలు





**జిల్లా కలెక్టర్ రాజర్షి షా**

**ఆదిలాబాద్ బ్యూరో, నవంబర్ 7, (ప్రజా జ్యోతి):** ఆదిలాబాద్ జిల్లాలో పని చేయడానికి, నేర్చుకోవడానికి విస్తారమైన అవకాశాలు ఉన్నాయని జిల్లా కలెక్టర్ రాజర్షి షా అన్నారు. శుక్రవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో ఆల్ ఇండియా సివిల్ సర్వీసెస్ శిక్షణలో భాగంగా జిల్లా పర్యటన పూర్తి చేసుకున్న ఐఏఎస్, ఐఆర్ఎస్, ఐపీఎస్, ఐఇఎస్, ఐఎస్ఎస్ అధికారుల బృందానికి వీడ్కోలు కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ప్రభుత్వ సంక్షేమ పథకాల అమలు పర్యవేక్షణ పకడ్బందీగా జరుగుతోందని తెలిపారు. జిల్లాలోని పాఠశాలల్లో ముఖ హాజరు సిస్టమ్ ప్రవేశపెట్టి సమర్థవంతంగా అమలు చేస్తున్నామన్నారు. ముత్రా (కే) గ్రామం దేశవ్యాప్తంగా ఆదర్శ గ్రామంగా నిలిచిందని, అక్కడి ఇన్నోవేటివ్ ఆలోచనలు ఇతర ప్రాంతాలకు ప్రేరణగా మారుతున్నాయని చెప్పారు. జిల్లా పర్యటనలో చేసిన విలేజ్ స్టడీ అధికారులు భవిష్యత్తు ప్రణాళికల్లో ఉపయోగపడుతుందని కలెక్టర్ ఆశాభావం వ్యక్తం చేశారు. శిక్షణలో పాల్గొన్న అధికారులందరికీ ఆల్ ది బెస్ట్ అని తెలిపారు. దీనికి ముందు శిక్షణ బృందంలోని పలువురు అధికారులు మాట్లాడుతూ పర్యటనలో విలువైన అనుభవం పొందినట్లు తెలిపారు. జిల్లా యంత్రాంగం అందించిన సహకారానికి కృతజ్ఞతలు తెలిపారు. పర్యటన సందర్భంగా అధ్యయనం చేసిన అంశాలపై పలు సూచనలు, సలహాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో అటవీ అధికారి ప్రశాంత్ బాజీరావ్ పాటిల్, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ రాజేశ్వర్, శిక్షణ కలెక్టర్ సలోని చాబ్రా, కోఆర్డినేటర్ స్వామి, సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

# మొబైల్ ఫోన్లు తిరిగి రాబట్టడం కోసం ప్రత్యేక బృందం ఏర్పాటు



**ఆదిలాబాద్ బ్యూరో, నవంబర్ 7, (ప్రజా జ్యోతి):** జిల్లాలో బాధితులు పోగొట్టుకున్న, చోరికి గురైన 117 సెల్ ఫోన్లను బాధితులకు తిరిగి అప్పగించినట్లు జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ తెలిపారు. ప్రస్తుత సమాజంలో మొబైల్ ఫోన్ లేనిదే ఎలాంటి పని జరగని సందర్భంలో మనకు అత్యంత విలువైనదని, తక్కువ సమయంలో ఎక్కువ పని చేసే సాంకేతిక పరికరం మొబైల్ ఫోన్ అని, మొబైల్ ఫోన్‌లో అన్ని వివరాలు, అన్ని జ్ఞాపకాలు,అన్ని లావాదేవీలకు సంబంధించిన అప్లికేషన్లు ఉంటాయని, సాధారణంగా ప్రజలు మొబైల్ ఫోన్లు పోగొట్టుకోవడం, దొంగలించబడటం జరుగుతుందని అన్నారు. తిరిగి వాటిని సంపాదించాలంటే, ఈ సందర్భంలో బాధితులు వెంటనే https://www.ceir.gov.in అనే వెబ్సైట్ లో లేదా దగ్గర్లో ఉన్న పోలీస్ స్టేషన్లో సంప్రదించాలని జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఐపిఎస్ తెలిపారు. ఆదిలాబాద్ జిల్లా లో ఇలా పోగొట్టుకున్న మొబైల్ ఫోన్లను తిరిగి సంపాదించడం కోసం జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఐపిఎస్ ప్రత్యేకంగా రికవరీ బృందాన్ని ఏర్పాటు చేశారని, ఇలా జిల్లా ఎస్పీ ఆదేశాలతో వీరు గత నెల రోజుల వ్యవధిలో దాదాపు వివిధ రాష్ట్రాల నుండి జిల్లాల నుండి బాధితులు పోగొట్టుకున్నటువంటి, దొంగలించబడినటువంటి 117 మొబైల్ ఫోన్లను తిరిగి రాబట్టడం జరిగిందని తెలిపారు. మొబైల్ ఫోన్లను పోగొట్టుకున్న బాధితులు దాదాపు మధ్యతరగతి కుటుంబీకులు, బీదవారు వారు ఎంతగానో కష్టపడి కొనుక్కున్న మొబైల్ ఫోన్ను తిరిగి వారికి అందజేయాలనే సదుద్దేశంతో జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఐపిఎస్ ఈ బృందాన్ని ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సందర్భంగా సోమవారం స్థానిక పోలీస్ హెడ్ క్వార్టర్స్ సమావేశం మందిరంలో ఆదిలాబాద్ జిల్లాలో మొబైల్ ఫోన్లను పోగొట్టుకున్న, చోరీకి గురైనటువంటి బాధితులకు 117 మొబైల్ ఫోన్లు (దాదాపు 18 లక్షల విలువ చేసే ) వివిధ ప్రాంతాల నుండి తెప్పించి బాధితులకు తిరిగి అందజేశారు. జిల్లాలో ఇప్పటివరకు 1150 మొబైల్ ఫోన్లను బాధితులకు తిరిగి అందజేయడం జరిగిందని జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ తెలిపారు. ఈ ప్రక్రియ నిరంతరం కొనసాగుతుందని, ప్రతి నెల రోజులలో పోగొట్టుకున్న మొబైల్ ఫోన్లను తిరిగి రాబట్టి బాధితులకు అందజేయడం జరుగుతుందని హామీ ఇచ్చారు. బాధితులు మొబైల్ ఫోన్లు పోగొట్టుకున్న వెంటనే పోలీస్ స్టేషన్ను సంప్రదించాలని తెలిపారు. మొబైల్ ఫోన్ దుకాణాల యజమానులు, రిపేరింగ్ దుకాణాల యజమానులు, మొబైల్ ఫోను కొనే ముందు మొబైల్ ఫోన్ యజమాని అనుమతి సరైన పత్రాలు తీసుకోవాలని, దొంగ మొబైల్ ఫోన్లు కొన్న ఎడల వారిపై చట్టప్రకారం చర్యలు తీసుకోబడతాయని హెచ్చరించారు. ముఖ్యంగా రాబట్టిన మొబైల్ ఫోన్లు ఉత్తర భారతదేశంలో ఉండటం వాటిని ప్రత్యేక బృందం ఆధ్వర్యం లో తిరిగి రాబట్టడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమం లో అదిలాబాద్డి.ఎస్.పి .ఎల్ జీవన్ రెడ్డి, ప్రత్యేక బృందం సభ్యులు ఆర్ఎస్ఐ పి గోపి కృష్ణ, ఎం ఎ రియాస్, మజీద్, త్రిశూల్, అన్వేష్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.




# జిల్లాలో చిత్తడి నేలలను గుర్తించి నివేదిక సమర్పించాలి

**జిల్లా కలెక్టర్ రాజర్షి షా**

**ఆదిలాబాద్ బ్యూరో, నవంబర్ 7, (ప్రజా జ్యోతి):** జిల్లాలోని చిత్తడి నేలను గుర్తించి సమగ్ర నివేదిక అందజేయాలని జిల్లా కలెక్టర్ రాజర్షి షా అధికారులు ఆదేశించారు. శుక్రవారం కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో చిత్తడి నేలల సర్వే, సరిహద్దుల గుర్తింపు అంశంపై జిల్లా స్థాయి కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ఇప్పటి వరకు జిల్లాలో 160 చిత్తడి నేల ప్రాంతాలు గుర్తించినట్లు తెలిపారు. ప్రాధాన్యత క్రమంలో బోథ్, బజార్ హత్నూర్, తాంసీ, తలమడుగు, ఇచ్చోడ మండలాల్లోని చిత్తడి నేలలను గుర్తించి, సర్వేతో పాటు గ్రామసభలు నిర్వహించి సమగ్ర నివేదిక సమర్పించాలని సూచించారు. సర్వే, గ్రామసభల షెడ్యూల్‌ను కమిటీ సభ్యులకు అందజేయనున్నట్లు తెలిపారు. ఈ నెల 25లోగా సుప్రీంకోర్టు ఆదేశాల మేరకు నోటిఫికేషన్ ప్రక్రియ పూర్తిచేసి నివేదికను సమర్పించాల్సిందిగా సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ సమావేశంలో జిల్లా అటవీ అధికారి ప్రశాంత్ బాజీ రావు పాటిల్, ఆర్డీఓ స్రవంతి, డీఆర్డీఓ రవీందర్ రాథోడ్, జిల్లా పంచాయతీ అధికారి రమేష్, మున్సిపల్ కమిషనర్ రాజు, ఇతర అధికారులు పాల్గొన్నారు.

# స్వాతంత్ర ఉద్యమంలో దేశాన్ని ఏకం చేసిన గీతం "వందే మాతరం"

**ఉట్నూర్ సమగ్ర గిరిజన అభివృద్ధి సంస్థ ఇంచార్జ్ ప్రాజెక్టు అధికారి యువరాజ్ మర్మాట్**



**ఆదిలాబాద్ బ్యూరో, నవంబర్ 7, (ప్రజా జ్యోతి):** స్వాతంత్ర ఉద్యమంలో దేశాన్ని ఏకం చేసిన గీతం వందే మాతరం అని ఉట్నూర్ సమగ్ర గిరిజన అభివృద్ధి సంస్థ ఇంచార్జ్ ప్రాజెక్టు అధికారి యువరాజ్ మర్మాట్ అన్నారు. వందేమాతరం గీతం రచించి 150 సంవత్సరాలు పూర్తి అయిన సందర్భంగా శుక్రవారం ఉట్నూర్ సమగ్ర గిరిజన అభివృద్ధి సంస్థ కార్యాలయంలో వందేమాతరం సామూహిక గీతాలాపన కార్యక్రమంలో అధికారులు, ఉపాధ్యాయులు, ఉద్యోగులు, యువజన సంఘాల ప్రతినిధులతో కలిసి హాజరై గీతాలాపన చేశారు. ఈ సందర్భంగా ఇంచార్జ్ ప్రాజెక్టు అధికారి మాట్లాడుతూ వందేమాతరం గీతం రచించి 150 సంవత్సరాలు పూర్తి కావడం సంతోషంగా ఉందని, బంకించంద్ర చటర్జీ ప్రజలందరినీ ఏకం చేసిన గేయ రచన చేశారని, ఈ గీతం స్వాతంత్ర ఉద్యమ కాలంలో పోరాటానికి స్ఫూర్తినిచ్చిందని తెలిపారు. భారతీయులందరిలో స్వాతంత్ర కాంక్షను రగిలించిందని, దేశ ఐక్యతకు ఈ గీతం నిదర్శనమని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## రెవెన్యూ అవినీతి బీభత్సం అధికారుల అక్రమాలపై ప్రజల ఆగ్రహం

**ప్రజా జ్యోతి క్రైమ్ రిపోర్టర్ నవంబర్ 7, ఆసిఫాబాద్ కొమురం భీం :** వాంకిడి మండల రెవెన్యూ కార్యాలయంలో అవినీతి రోజురోజుకూ పెరిగిపోతోందని ప్రజలు తీవ్ర ఆరోపణలు చేస్తున్నారు. జనన%-%మరణ సర్టిఫికెట్ కోసం వెళ్లిన నిరుపేదల నుంచి అధికారులు బహిరంగంగా డబ్బులు వసూలు చేస్తున్నారు ప్రజలు మండిపడుతున్నారు. “డబ్బు ఇవ్వకపోతే సర్టిఫికెట్ రావడం లేదు ఫైల్ కదలడం లేదు” అని బాధితులు ఆవేదన వ్యక్తం చేస్తూ, రెవెన్యూ అధికారుల దోపిడీ తీరును బహిర్గతం చేశారు. ప్రభుత్వం ఉచితంగా ఇవ్వాల్సిన సేవలకు కూడా డబ్బు అడగడం సిగ్గుచేటు అని ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. తమ అధికారాన్ని దుర్వినియోగం చేసుకుంటూ పేద ప్రజలపై అన్యాయం చేస్తున్న రెవెన్యూ అధికారులు ప్రజల దుస్థితిని లాభంగా మార్చుకుంటున్నారని ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. రెవెన్యూ కార్యాలయంలో అవినీతి సారంగం పుట్టు కుందంటూ ప్రజలు తీవ్ర ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. “సేవ పేరు చెప్పి సొమ్ము వసూలు చేసే అధికారులపై వెంటనే



విచారణ జరిపి కఠిన చర్యలు తీసుకోవాలి. లేకపోతే మేము వీధుల్లోకి వస్తాం” అని ప్రజలు హెచ్చరిస్తున్నారు. రెవెన్యూ శాఖలో జరుగుతున్న ఈ అక్రమాలు పేదల హక్కులను తుంగలో తొక్కుతున్నాయని ప్రజలు మండిపడుతున్నారు. ఉన్నతాధికారులు ఈ అవినీతి మాఫియాపై తక్షణ చర్యలు తీసుకుని బాధితులకు న్యాయం చేయాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు. ఖవాంకిడి రెవెన్యూ కార్యాలయంలో సర్టిఫికెట్ కోసం వెళ్లిన ప్రజలపై డబ్బు నగదు అవకాశంగా మార్చుకుంటున్నారు ప్రజలు తీవ్రంగా ఆరోపిస్తున్నారు.

## అవినీతి లేని తెలంగాణ నిర్మాణమే ప్రజారాజ్యం పార్టీ లక్ష్యం.



**లక్షెట్టిపేట, నవంబర్ 7(ప్రజాజ్యోతి):** అవినీతి లేని తెలంగాణ నిర్మాణమే లక్ష్యమని, దేశ రాజకీయ ముఖచిత్రం మార్చడానికి యువత రాజకీయాల్లోకి రావాలని తెలంగాణ ప్రజా రాజ్యం పార్టీ రాష్ట్ర అధ్యక్షులు జిలుకర రవి కుమార్ పిలుపునిచ్చారు. శుక్రవారం పట్టణ%శీ%లోని ప్రెస్ క్లబ్ లో ఆ పార్టీ నాయకులు మాట్లాడారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా పార్టీని బలోపేతం చేయడానికి రాజకీయ చైతన్య రథయాత్రలు, మేధావులు, ఉన్నత విద్యావంతులు, సంఘ సేవకులు, యువత ప్రజారాజ్యం పార్టీలో చేరేందుకు తెలంగాణ ప్రజారాజ్యం పార్టీ కృషి చేస్తుందని వివరించారు. అధికార కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా వైఫల్యం చెందిందని, అలాగే గత పది ఏళ్ల పాలనలో బిఆర్ఎస్ అధినేత కేసిఆర్ అభివృద్ధిని విస్మరించి, అవినీతి అక్రమాలను పెంచి పోషించారన్నారు. ఇక బిజెపి మతాలను రెచ్చగొడుతూ రాజ్యాంగాన్ని మార్చే కుట్ర చేస్తోందని ఈ మూడు పార్టీలకు బుద్ధి చెప్పడమే లక్ష్యంగా ప్రజా రాజ్యం పార్టీ ముందుకు సాగుతుందని ఆయన తెలిపారు. ముఖ్యంగా యువత నేడు రాజకీయాలను చూసి భయపడుతున్నారని, అసహ్యంగా చూస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. సేవాభావం కలిగిన యువత ధైర్యంగా రాజకీయాల్లోకి రావాలని విజ్ఞప్తి చేశారు. అనంతరం పార్టీ రాష్ట్ర స్టార్ క్యాంపెనర్, విశ్రాంత ఐఏఎస్ కూనపు రెడ్డి హరిప్రసాద్ మాట్లాడుతూ ఇటీవల పార్టీ ఆశయాలు, సిద్ధాంతాలను మెచ్చి చాలామంది పార్టీలో చేరడానికి ముందుకు వస్తున్నారన్నారు. 2028 నాటికి పార్టీని బలోపేతం చేసి, అవినీతి లేని తెలంగాణ నిర్మాణమే లక్ష్యంగా ముందుకు సాగుతామని ఆయన తెలిపారు. వచ్చే స్థానిక సంస్థలు ఎన్నికల్లో తమ పార్టీ అన్ని స్థానాలకు పోటీ చేస్తుందని ఆయన వెల్లడించారు. రాష్ట్రంలోని అన్ని రకాల స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రజా రాజ్యం పార్టీ పోటీ చేస్తుందని తెలిపారు. త్వరలోనే రాష్ట్రంలోని అన్ని జిల్లాలలో చైతన్య రథయాత్ర నిర్వహించి ప్రజారాజ్యం పార్టీని ఆదరించండి- అవినీతి లేని తెలంగాణను నిర్మించుకోండి అనే నినాదంతో గ్రామ గ్రామానికి వెళ్తామని ఆయన చెప్పారు. ఈ విలేకరుల సమావేశంలో మహిళ నాయకులు విజయ రెడ్డి, ఉదయ్ సింగ్ లు పాల్గొన్నారు.

# స్థాయి మించి వైద్యం చేస్తున్న ఆర్ఎంపిలు

**అనుమతి లేని ఆర్ ఎం పి పి ఎం పి క్లినిక్లపై చర్యలు తీసుకోవాలి**

**ఆసిఫాబాద్ నవంబర్ 07 ప్రజా జ్యోతి:** జిల్లాలోని వివిధ మండలాల్లో ఆర్ఎంపీలు, పీఎంపీలు తమ అర్హతకు మించి వైద్యం చేస్తున్నారని డివైఎఫ్ఐ, కెవిపిఎస్ నాయకులు ఆవేదన వ్యక్తం చేశారు. వైద్యం పేరుతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి గోడిసెల కార్తీక్, కెవిపిఎస్ జిల్లా కార్యదర్శి దుర్గం దినకర్ తెలిపారు. ఆర్ఎంపీలు పీఎంపీలుగా ప్రజలకు అందించే చికిత్సలో అధిక మోతాదులో ఇంజక్షన్లు ఇస్తున్నారని, దాంతో కొందరి కిడ్నీలు దెబ్బతినే పరిస్థితి ఏర్పడుతోందని పేర్కొన్నారు. ప్రథమ చికిత్సకు మాత్రమే పరిమితమవ్వాల్సిన క్లినిక్లు నేడు ఆసుపత్రులుగా మారి ప్రజల ప్రాణాలతో ఆటలాడుతున్నాయని విమర్శించారు. ఇలాంటి క్లినిక్లపై వెంటనే చర్యలు తీసుకొని ప్రజల ప్రాణాలను రక్షించాలని ఏఓ కి వినతిపత్రం సమర్పించామని తెలిపారు. వైద్యం పేరుతో అమాయక ప్రజలను ఆర్థికంగా దోచుకుంటున్న వైద్యులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు టీక్ ఆనంద్, ఉపాధ్యక్షుడు దుర్గం నిఖిల్, కెవిపిఎస్ జిల్లా నాయ





## నృత్య ప్రదర్శనతో ఆకట్టుకున్న ఏఈఓ

**జన్నారం,నవంబర్7(ప్రజాజ్యోతి):** తెలంగాణ భాషా సాంస్కృతిక శాఖ మరియు అంబేద్కర్ తెలంగాణ సచివాలయ అసోసియేషన్ అధ్వర్యంలో హైదరాబాద్ రవింద్రభారతీ లో నిర్వహించిన ప్రభుత్వ ఉద్యోగుల రాష్ట్ర నృత్య పోటీలలో మంచిర్యాల జిల్లా నుంచి వ్యవసాయ శాఖ నుంచి జన్నారం మండలం కలమడుగు గ్రామ ఏఈవో దివ్య కూచిపూడి నృత్య ప్రదర్శన చేసి ఆకట్టుకున్నారు. పోటీలలో రాష్ట్ర ఉన్నత అధికారుల చేతుల మీదుగా ప్రశంస పత్రం అందుకున్నారు. ఈ సందర్భంగా నృత్య ప్రదర్శనతో ఆకట్టుకొని, రాష్ట్ర ఉన్నత అధికారుల చేతుల మీదుగా ప్రశంసా పత్రం అందుకున్న వ్యవసాయ విస్తరణ అధికారిని దివ్యను అధికారులు ప్రజాప్రతినిధులు అభినందించారు

## వందేమాతర గీతం దేశభక్తికి నిర్వచనం

**జిల్లా కలెక్టర్ వెంకటేష్ ధోత్రే**



**కొమురం భీం జిల్లా ప్రతినిధి నవంబర్ 07 ప్రజా జ్యోతి:** వందేమాతరం గీతం దేశభక్తికి నిర్వచనం అని కొమురం భీమ్ జిల్లా కలెక్టర్ వెంకటేష్ ధోత్రే అన్నారు. వందేమాతరం గీతం రచించి 150 సంవత్సరాలు పూర్తి అయిన సందర్భంగా కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా కేంద్రంలోని సమీకృత జిల్లా కలెక్టరేట్ భవన సమావేశ మందిరంలో వందేమాతరం సామూహిక గీతాలాపన కార్యక్రమానికి ఆసిఫాబాద్ రాజస్వ మండల అధికారి లోకేశ్వర్ రావు, అధికారులు, ఉపాధ్యాయులు, ఉద్యోగులు, యువజన సంఘాల ప్రతినిధులతో కలిసి హాజరై గీతాలాపన చేశారు. ఈ సందర్భంగా కొమురం భీమ్ జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ వందేమాతరం గీతం రచించి 150 సంవత్సరాలు పూర్తి కావడం సంతోషంగా ఉందని స్వాతంత్ర ఉద్యమ కాలంలో పోరాటానికి స్ఫూర్తినిచ్చిందని తెలిపారు. భారతీయులందరిలో స్వాతంత్ర కాంక్షను రగిలించిందని, దేశ ఐక్యతకు ఈ జీతం నిదర్శనమని అన్నారు. వందేమాతరం గీతాన్ని ఆలపించడం ద్వారా దేశభక్తిని చాటు దామని తెలిపారు కార్యక్రమంలో జిల్లా అధికారులు, సిబ్బంది, యువజన సంఘాల ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు



## ఏసీబీ అధికారుల వలలో మరో సివిల్ సప్లై అధికారి..!



**ఆసిఫాబాద్ నవంబర్ 7 ప్రజా జ్యోతి:** కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లాలో ఓ అధికారి లంచం తీసుకుంటుండగా రెడ్ హ్యాండెడ్ గా ఏసీబీ అధికారులకు చిక్కాడు. గురువారం రాత్రి పౌర సరఫరాల శాఖ మేనేజర్ నర్సింగరావు రూ.75వేలు లంచం తీసుకుంటూ ఏసీబీ అధికారులు పట్టుకున్నారు. ఆదిలాబాద్ ఏసీబీ డీఎస్పీ మధు తెలిపిన వివరాల ప్రకారం.. దహెగాంకు చెందిన సందీప్ వాసవి మోడ్రన్ రైస్ మిల్లుకు ప్రభుత్వం ఇచ్చిన వడ్లను మిల్లులో పీఏఫ్ బియ్యం గా మార్చి గోదామ్ కి తరలించేందుకు నాణ్యత లోపం ఎన్వోసీ ఇవ్వాలని జిల్లా పౌర సరఫరాల శాఖ మేనేజర్ నర్సింగరావును రైస్ మిల్లు యజమాని కోరాడు. అయితే రూ.25వేలు చొప్పున మూడు లారీలకు రూ75వేలు మొత్తం లంచం డిమాండ్ చేశాడు. దీంతో బాధితుడు ఏసీబీనీ ఆశ్రయించాడు. గురువారం రెబ్బెన మంచిర్యాల రోడ్డుపై లంచం తీసుకుంటుండగా వెంబడించి నర్సింగరావుతో పాటు టెక్నికల్ అసిస్టెంట్ మణికంఠలను ఏసీబీ అధికారులు అదుపులోకి తీసుకున్నారు. అదుపులోకి తీసుకొని విచారించగా.. 16 లారీలకు లంచం తీసుకున్నట్టు తెలిపారు. అధికారులు ఎవ్వరైనా లంచం అడిగితే ఏసీబీ అధికారులను ఆశ్రయించాలని ఆయన కోరారు.

## జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలప్రచారం లో పాల్గొన్న కాంగ్రెస్ నాయకులు.



**చింతలమానేపల్లి:నవంబర్ 07,(ప్రజాజ్యోతి)ప్రతినిధి:** జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల ప్రచారంలో భాగంగామంచిర్యాల శ్రీరాంపూర్ శ్రీనగర్ కాలనీ పల్లవి ఏ స్టేట్స్,కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నవీన్ యాదవ్ ను గెలిపించాలని, నిర్వహించిన ప్రచార కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర ఐటీ మరియు పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు, రామగుండం నియోజకవర్గ శాసన సభ్యులు రాజ్ ఠాకూర్ మక్కన్ సింగ్ తో కలిసి,తెలంగాణ రాష్ట్ర కనీస వేతన సలహా మండలి చైర్మన్ బి. జనక్ ప్రసాద్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా, జనక్ ప్రసాద్ మాట్లాడుతూ కాంగ్రెస్ అభ్యర్థి విజయం సాధించేందుకు ఐ యన్ టీ యు సి నాయకులు కట్టుబడి ఉన్నారని, ప్రజల ఆకాంక్షలను నెరవేర్చే ప్రజాస్వామ్య ప్రభుత్వం కోసం కాంగ్రెస్ పార్టీకి సమగ్ర మద్దతు అందించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఐ యన్ టీ యు సి కేంద్ర నాయకులు త్యాగరాజన్, కాంపెల్లి సమ్మయ్య, జెట్టి శంకర్ రావు, వికాస్ కుమార్ యాదవ్, సదానందం, రవీందర్ రెడ్డి, లైసన్ శ్రీనివాస్, మనోజ్ కుమార్, రాపర్తి శ్రీనివాస్, దేవి భూమయ్య, కుమార్, వెంకటేష్ తదితరులు పాల్గొన్నమని, చాట్ల అశోక్, ఐయన్టీ యుసి జనరల్ సెక్రటరీ ఒక ప్రకటనలో పేర్కొన్నారు.



## ఆర్ఎంపీల ఇష్టారాజ్యం



ఈ సందర్భంగా డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శులు గోడిసెల కార్తీక్, దుర్గం దినకర్ మాట్లాడుతూ "ఆర్ఎంపీలుగా పేరొందిన నకిలీ వైద్యులు, వైద్య వృత్తిని సేవా ధర్మంగా కాకుండా దోపిడీ యంత్రంగా మార్చారు. ఎక్కడ చూసినా ఇంజక్షన్లు, డ్రిప్పులు, బాటిల్స్ ఇవే వారి వైద్య పద్ధతులు! పేద ప్రజలకు ఇచ్చే అధిక మోతాదులో ఇంజక్షన్ల వల్ల కిడ్నీలు, కాలేయాలు దెబ్బతింటున్నాయి. మందుల పేరుతో నకిలీ సీసాలను వాడుతున్నారు. క్లినిక్ అని చెప్పుకునే గదుల్లో మురికిగా ఉన్న మంచాలు, పాడైన పరికరాలు %-% ప్రజల ప్రాణాలకు తెగులు అయిపోయాయి" అని ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రథమ చికిత్స పరిమితి కలిగిన ఈ క్లినిక్లు, ఇప్పుడు ఆసుపత్రుల్లా నడుస్తూ ప్రజలను మోసం చేస్తున్నాయని వారు ఆరోపించారు. "ఒకవేళ సాధారణ జ్వరం వచ్చినా వెంటనే సెలైన్ పెట్టి ఇంజక్షన్లు పెడుతున్నారు. పేదలు వీరిని దేవుళ్లలా నమ్ముతున్నారు కానీ చివరికి వారి ఆరోగ్యమే బలి అవుతోంది," అని వారు గంభీరంగా తెలిపారు. "వైద్యం పేరుతో పేదలపై దోపిడీ చేసే ఈ నకిలీ వైద్యులు, వాస్తవానికి హంతకులే. వీరిపై ప్రభుత్వం కఠిన చట్టపరమైన చర్యలు తీసుకోవాలి. లేకపోతే ఈ నిర్లక్ష్యం వల్ల మరిన్ని ప్రాణనష్టాలు జరుగుతాయి," అని నాయకులు హెచ్చరించారు. డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు టిక నంద్, ఉపాధ్యక్షుడు దుర్గం నిఖిల్, కెవిపిఎస్ జిల్లా నాయకుడు వడ్లూరి మల్లేష్ మాట్లాడుతూ "ప్రజల ప్రాణాలను కాపాడే బాధ్యత ప్రభుత్వంపై ఉంది. ఆర్ఎంపీలకు లైసెన్స్ ఇవ్వడం లేదు కానీ వారు పశు వైద్యంలా మానవులపై ప్రయోగాలు చేస్తున్నారు. ఇది ప్రజాస్వామ్యంలో నేరం. ఇలాంటి వారిపై ఫోరెన్సిక్ విచారణ జరిపి, క్లినిక్లను తక్షణం సీజ్ చేయాలని మేము డిమాండ్ చేస్తున్నాం," అన్నారు. ఈ సందర్భంగా నాయకులు హెచ్చరిస్తూ "ప్రజల ఆరోగ్యంతో ఆటలు ఆడే ఈ ఇంజక్షన్ మాఫియాను వదిలిపెట్టము. చర్యలు తీసుకోకపోతే జిల్లా వ్యాప్తంగా ఆందోళనలు, నిరసనలు ఉధృతం చేస్తాము. వైద్య శాఖ నిద్రలేచి ప్రజల ప్రాణాలను కాపాడాలి" అని హెచ్చరించారు. జిల్లాలో ఇప్పటికే పలు చోట్ల ఇలాంటి క్లినిక్ల వల్ల తీవ్ర అనారోగ్య సమస్యలు తలెత్తాయని ప్రజలు చెబుతున్నారు. గ్రామాల్లో ఎవరికైనా జ్వరం వచ్చినా ఆర్ఎంపీల దగ్గరికి వెళ్లడం అలవాటుగా మారింది. దాంతో చిన్న రోగాలు కూడా ప్రాణాంతకంగా మారుతున్నాయని బాధితులు ఆవేదన వ్యక్తం చేశారు. ప్రజల జీవన హక్కులను కాపాడేందుకు, వైద్య రంగాన్ని శుద్ధి చేయేందుకు ప్రభుత్వం వెంటనే చర్యలు చేపట్టాలని డివైఎఫ్ఐ, కెవిపిఎస్ నాయకులు కలెక్టర్ ఏవో గారిని కోరారు. ఈ కార్యక్రమంలో అనేక ప్రజా సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు.

## గంజాయి సాగు పై కఠిన చర్యలు కెరమేరీ పోలీసుల దూకుడు నిషేధిత మొక్కలు

**ప్రజా జ్యోతి క్రైమ్ రిపోర్టర్ కొమురం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా, నవంబర్ 7:** స్వాధీనం జిల్లాలో నిషేధిత గంజాయి సాగును అరికట్టేందుకు పోలీసులు కఠిన చర్యలు ప్రారంభించారు. కెరమేరీ మండలంలోని కోటా గ్రామ పరిధిలో గంజాయి సాగు చేస్తున్న ఘటన వెలుగులోకి వచ్చింది. పరంధోళి గ్రామ పంచాయతీకి చెందిన గాయకవాడ్ శివాజీ (వయసు 50) తన పత్తి చేనులో 28 గంజాయి మొక్కలను సాగు చేస్తున్నట్లు పోలీసులు గుర్తించారు. పోలీసులు అక్కడికి చేరుకొని గంజాయి మొక్కలను స్వాధీనం చేసుకున్నారు. ఈ మొక్కల అంచనా విలువ సుమారు రూ. 2.80 లక్షలు ఉంటుందని కెరమేరీ ఎస్సై మధుకర్ తెలిపారు. జిల్లా ఎస్పీ కాంతిలాల్ పాటిల్ ఐపీఎస్, ఆసిఫాబాద్ ఎఎస్పీ చిత్తరంజన్ ఐపీఎస్ గార్ల ఆదేశాల మేరకు గంజాయి నిర్మూలనలో భాగంగా ప్రత్యేక తనిఖీలు నిర్వహించిన సందర్భంగా ఈ చర్య చేపట్టినట్లు ఎస్సై తెలిపారు. గంజాయి సాగు లేదా వినియోగం పూర్తిగా చట్టవిరుద్ధమని, ఇటువంటి నేర చర్యలలో పాల్గొనేవారిపై కఠిన చర్యలు తప్పవని ఆయన హెచ్చరించారు. ఎవరైనా అక్రమంగా మత్తు పదార్థాలు పెంచడం, అమ్మడం, వినియోగించడం దేశ చట్టానికి వ్యతిరేకమని, ఈ నేరాలకు పాల్పడిన వారు ఏ రకమైన సాకులు చెప్పినా కఠిన శిక్షల నుండి తప్పించుకోలేరని ఎస్సై మధుకర్ స్పష్టం చేశారు. గంజాయి మొక్కలను అక్కడికక్కడే ధ్వంసం చేసి, నిందితుడిపై ఎన్డిపిఎస్ చట్టం ప్రకారం కేసు నమోదు చేశారు.ఈజిల్లా పోలీసు శాఖ గంజాయి నిర్మూలనపై పూర్తి దృష్టి సారించిందని, రాబోయే రోజుల్లో ఇలాంటి అక్రమ సాగులపై మరింత తీవ్ర చర్యలు తీసుకుంటామని ఎస్సై తెలిపారు. ప్రజలు గంజాయి సాగును గమనించిన వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలని, నిషేధిత పంటల నిర్మూలనలో ప్రజల సహకారం అత్యవసరమని ఆయన పేర్కొన్నారు. సమాజాన్ని మత్తు పదార్థాల ముప్పు నుండి కాపాడేందుకు ప్రతి ఒక్కరు బాధ్యతగా వ్యవహరించాలని పోలీసు అధికారులు విజ్ఞప్తి చేశారు.



# బీసీ జేఏసీ చైర్మన్ రూప్నర్ రమేష్‌కు సన్మానం



**ఆసిఫాబాద్, నవంబర్ 7 ప్రజా జ్యోతి:** బీసీ జేఏసీ చైర్మన్, బీసీ సంఘం జిల్లా అధ్యక్షుడు డాక్టర్ రూప్నర్ రమేష్‌ను పలువురు బీసీ నాయకులు, బహుజన వాదులు ఘనంగా సన్మానించారు. ఇటీవల రాష్ట్ర బీసీ జేఏసీ ఆధ్వర్యంలో చేపట్టిన అష్టాంగ ఆందోళన కార్యక్రమాల పిలుపు మేరకు జిల్లా కేంద్రంలో జరిగిన మౌన పోరాట దీక్షను విజయవంతంగా నిర్వహించినందుకు ఆయనకు ఈ సన్మానం లభించింది. ఈనెల 6న కొమరం భీం ఆసిఫాబాద్ జిల్లా కేంద్రంలోని భాగ్యనగర్‌లోని మహాత్మ జ్యోతిబా పూలే విగ్రహం వద్ద డాక్టర్ రూప్నర్ రమేష్ నాయకత్వంలో ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ, విద్యార్థి, యువజన, బహుజన బలగాలు పెద్దఎత్తున మౌన పోరాట దీక్ష చేపట్టాయి. ఈ కార్యక్రమంలో పలువురు బహుజన మేధావులు, నాయకులు పాల్గొని దీక్షను విజయవంతం చేశారు. ఈ సందర్భంగా రైతులు, బహుజన వాదులు, బీసీ సంఘాల నాయకులు రూప్నర్ రమేష్‌ను కలుసుకొని సన్మానం చేశారు. రాబోయే రోజుల్లో ఆయన నాయకత్వంలో జిల్లాలో మరిన్ని ఉద్యమాలు చేపట్టి, బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు సాధించేందుకు కృషి చేస్తామని పాల్గొన్న నాయకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో బీసీ జేఏసీ జిల్లా వైస్ చైర్మన్ మాచర్ల శ్రీనివాస్, జిల్లా కోఆర్డినేటర్ ఆవిడపు ప్రణయ్, బీసీ యువజన సంఘం ఆసిఫాబాద్ డివిజన్ అధ్యక్షుడు బొట్టుపల్లి ప్రశాంత్, బీసీ సంక్షేమ సంఘం ఆసిఫాబాద్ మండల అధ్యక్షుడు సిరికొండ సాయి కృష్ణ పాల్గొన్నారు.

# కుటుంబం, స్నేహితులతో వ్యక్తిగత అనుభవాలను పంచుకొని మానసిక సమస్యల నుంచి బయటపడవచ్చు



**మంచిర్యాల ,7,నవంబర్ (ప్రజాజ్యోతి ):**: కుటుంబం, స్నేహితులతో కలిసి వ్యక్తిగత అనుభవాలను పంచుకోవడం వలన మానసిక సమస్యల నుంచి బయటపడవచ్చని డాక్టర్లు సూచించారు. తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల మహిళా డిగ్రీ కళాశాలలో మానసిక ఆరోగ్యం గురించి అవగాహన కార్యక్రమాన్ని శుక్రవారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ డాక్టర్ రామక పాండురంగ శర్మ, వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ జి. అనూష ,కళాశాల అధ్యాపక బృందం విద్యార్థులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ ఏ. ప్రసాద్ పి ఓ ఎన్‌ఓడి , డాక్టర్ శివప్రతాప్ మెడికల్ ఆఫీసర్, డాక్టర్.సునీల్ సార్ సైకియాట్రిస్ట్, దీక్షిత రాణి, సిఎచ్ఓ టి.అంజలి ఏఎన్ఎం లు పలోన్నారు. ఈ కార్యక్రమంలో మానసిక బలాన్ని ఎలా పెంచుకోవాలి, విద్యార్థులు ఒత్తిడిని అధిగమించేందుకు నిర్వహించే వర్క్‌షాప్‌లు, మైండ్‌ఫుల్‌నెస్, మరియు భావోద్వేగ ఆరోగ్యంపై సూచనలను ఇచ్చారు. మానసిక ఆరోగ్యంపై అవగాహన పెంచడానికి, డిప్రెషన్ మరియు ఎక్కువగా ఆలోచించడం తగ్గించడానికి అనేక సలహాలు ఇవ్వడం జరిగింది. పరీక్షల నుంచి ఒత్తిడిని ఎలా నివారించాలో కూడా సలహాలు ఇచ్చారు. ఈ కార్యక్రమాన్ని కళాశాల హెల్త్ సూపర్వైజర్ డి. లక్ష్మి నిర్వహించారు .

# అర్హులందరికీ ఇందిరమ్మ ఇళ్లు - డిసిసి అధ్యక్షుడు విశ్వప్రసాద్‌రావు

**ఆసిఫాబాద్, నవంబర్ 7 ప్రజా జ్యోతి:** అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇల్లు మంజూరు అవుతుందని కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు కొక్కిరాల విశ్వప్రసాద్‌రావు అన్నారు. శుక్రవారం తన నివాసంలో ఇందిరమ్మ లబ్ధిదారులకు ఇంటి మంజూరు పత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా డిసిసి అధ్యక్షుడు మాట్లాడుతూ, ఇందిరమ్మ ఇళ్ల మంజూరు, నిర్మాణ ప్రక్రియలో ఎవరి మధ్యవర్తిత్వం ఉండదని స్పష్టం చేశారు. ఇందిరమ్మ ఇళ్ల కోసం దళారులను నమ్మి మోసపోవద్దు. ప్రభుత్వం నిర్ణయించిన నిబంధనల ప్రకారం బిల్లులు జారీ అవుతాయి. లబ్ధిదారులు పనులను త్వరగా ప్రారంభించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ గాధవేని మల్లేష్, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు మాసాడె చరణ్, నాయకులు అసద్, రఫు, ఖలీం, కార్తీక్ తదితరులు పాల్గొన్నారు.



# డిప్యూటేషన్ పై వచ్చిన కార్యదర్శి రాహుల్ కు శాల్వతో ఘనంగా సన్మానించిన డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ సేవా సమితి

**సిర్పూర్ (టి) నవంబర్ 7, ప్రజా జ్యోతి న్యూస్:** కొముర౦ భీం, ఆసిఫాబాద్ జిల్లా సిర్పూర్ (టి)మండలంలోని పారిగా గ్రామ పంచాయతీకి డిప్యూటేషన్ పై వచ్చిన పంచాయతీ కార్యదర్శి మహుల్ కార్ రాహుల్ కు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ సేవా సమితి ఇంటర్నేషనల్ పారిగా%శీ% గ్రామ%శీ% జై భీమ్ నగర్ కమిటీ వారి ఆధ్వర్యంలో శాల్వతో ఘనంగా సన్మానించి భారత రాజ్యాంగ ఒక విశ్లేషణ పుస్తకం అందజేశారు. పారిగా గ్రామానికి సంబంధించిన అభివృద్ధి పనులు కోసం కార్యదర్శి కి తెలియజేశారు. దానికి కార్యదర్శి సానుకూలంగా స్పందించి తనవంతుగా గ్రామ అభివృద్ధికి కృషి చేస్తాను అని అన్నారు.ఈ కార్యక్రమంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ సేవా సమితి ఇంటర్నేషనల్ జిల్లా అధ్యక్షులు ఝాడే.అనిల్ కుమార్, ఉపాధ్యక్షులు నక్క సునీల్, జై భీమ్ నగర్ యూత్ అధ్యక్షులు దుర్కే శ్రీధర్, ఉపాధ్యక్షులు దుర్కే గౌతమ్, కార్యదర్శి దుర్కే రాకేష్, దుర్కే జశ్వంత్, కుకుడ్ కార్తీక్, ఝాడే అభిషై, తదితరులు పాల్గొన్నారు.



# వందేమాతరం దేశ ఐక్యత ఆత్మగౌరవానికి చిహ్నం

**మంచిర్యాల ,7,నవంబర్ (ప్రజాజ్యోతి ):** వందేమాతరం దేశ ఐక్యత ఆత్మగౌరవానికి చిహ్నం అని తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల మహిళా డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ రామక పాండురంగ శర్మ న్నారు . తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల మహిళా డిగ్రీ కళాశాలలో "సామూహిక వందేమాతరం గీతాలాపన కార్యక్రమాన్ని శుక్రవారం నిర్వహించారు. కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ రామక పాండురంగ శర్మ వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ జిఅనూష, అధ్యాపక బృందం, విద్యార్థినులు సామూహికంగా వందేమాతరం గీతాలాపన చేయడం జరిగింది. 1875లో ఆవిర్భవించిన ఈదేశ స్వాతంత్ర్య ఉద్యమానికి ప్రేరణ ఇచ్చిందని, వందేమాతరంను దేశ ఐక్యత ఆత్మగౌరవానికి చిహ్నంగా ప్రభుత్వం ప్రకటించిందని, ఈ వేడుకలు భారత దేశంలో దేశభక్తిని ఐక్యతను బలోపేతం చేయడమే కాకుండా, యువతలో దేశీయంగా గౌరవం, స్ఫూర్తిని పెంచే ఉద్దేశంతో నిర్వహిస్తున్నారని ప్రిన్సిపల్ డాక్టర్ రామక పాండురంగ శర్మ ఈ సందర్భంగా వివరించారు.

# గిరిజన ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తాం

**ఐటీడీఏ ప్రాజెక్ట్ అధికారి యువరాజ్ మర్మాట్ హామీ**

**సిర్పూర్ (టి) నవంబర్ 07:, ప్రజా జ్యోతి న్యూస్:** కొమురం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా ఐటీడీఏ ప్రాజెక్ట్ అధికారి బాధ్యతలు స్వీకరించిన యువరాజ్ మర్మాట్‌ను గిరిజన సంక్షేమ శాఖ ఉప సంచాలకురాలు ఆర్. రమాదేవి పుష్పగుచ్ఛం మరియు శాలువాతో సన్మానించారు. అనంతరం తెలంగాణ రాష్ట్ర గిరిజన సంక్షేమ ఉపాధ్యాయుల సంఘం ( టి ఎస్-టి డబ్ల్యు టి యు) ఆధ్వర్యంలో జరిగిన సమావేశంలో గిరిజన ఉపాధ్యాయుల వివిధ సమస్యలపై చర్చ జరిగింది.ఈ సందర్భంగా టి ఎస్-టి డబ్ల్యు టి యు నాయకులు ప్రాజెక్ట్ అధికారికి మెమోరాండం సమర్పించి, సి.ఆర్.టీ.ల తిరిగి నియామకాలు, రెగ్యులర్ ఉపాధ్యాయుల ఇంక్రిమెంట్ కోతల రద్దు, మరియు గిరిజన సంక్షేమ పాఠశాలల్లో మౌలిక సదుపాయాల బలోపేతం వంటి కీలక అంశాలను ప్రస్తావించారు.ప్రాజెక్ట్ అధికారి యువరాజ్ మర్మాట్ మాట్లాడుతూ గిరిజన ప్రాంతాల్లో పనిచేస్తున్న ఉపాధ్యాయులు ఎంతో కృషితో విద్యార్థుల భవిష్యత్తును తీర్చిదిద్దుతున్నారు. వారి శ్రేయస్సు కోసం నా వంతు కృషి చేస్తాను. సి ఆర్ టి ల సమస్యపై ప్రత్యేకంగా పరిశీలిస్తాను అని హామీ ఇచ్చారు.టి ఎస్-టి డబ్ల్యు టి యు పీజీ హెడ్‌మాస్టర్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు పూర్కా ఉద్ధవ్, ప్రధాన కార్యదర్శి నైతం కృష్ణరావ్, జిల్లా ప్రధాన కార్యదర్శి మడావి గోపాల్ తదితరులు మాట్లాడుతూ ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలో తొలగించిన సి ఆర్ టి లను తిరిగి నియమించాలని పి ఎమ్ ఆర్ సి కార్యాలయాలను బలోపేతం చేయాలని ఎన్‌సిఆర్‌టిల ఎఫ్ భత్యం పెంచాలని విజ్ఞప్తి చేశారు.సమావేశంలో రాష్ట్ర అధ్యక్షుడు కొట్నాక్ యాదవరావ్, జిల్లా అధ్యక్షుడు వెడ్మ యస్వంత్ రావ్, రాష్ట్ర మహిళా కార్యదర్శి కొట్నాక్ శకుంతల, జిల్లా క్రీడా అధికారి మడావి షేక్, ఏటీడీఓచిరంజీవి, పురుషోత్తం, శ్రీనివాస్, అలాగే సంఘ సభ్యులు ఆత్రం జగ్గరావ్, మడావి లచ్చు, చాహకటి శ్యాంరావ్, కోడెం రవీందర్ తదితరులు పాల్గొన్నారు.



# తెలంగాణ-మహారాష్ట్ర సరిహద్దులో ఎకో-బ్రిడ్జి పరిశీలన

**పనులు వేగవంతం చేయాలని సూచనలు**



**ఆసిఫాబాద్, నవంబర్ 7 ప్రజా జ్యోతి:** తెలంగాణ-మహారాష్ట్ర సరిహద్దులో నిర్మాణం జరుగుతున్న ఎకో-బ్రిడ్జి పనులను పరిశీలించడానికి ప్రాజెక్ట్ టైగర్ ఫీల్డ్ డైరెక్టర్ శాంతారామ్, కావాలి టైగర్ రిజర్వు మంచిర్యాల సార్, డి ఎఫ్ ఓ నీరజ్ కుమార్, ఆసిఫాబాద్ ఎఫ్డిఓ కాగజ్ నగర్ మరియు ఎన్ హెచ్ఏఐ అధికారులు పాల్గొన్నారు. పరిశీలనలో ఎకో-బ్రిడ్జి మట్టి నింపే పనులు ఆలస్యం కాకుండా వేగవంతం చేయాలని అధికారులు ఎన్ హెచ్ఏఐ కి స్పష్టంగా సూచనలు ఇచ్చారు. ఈ బ్రిడ్జి నిర్మాణం పరిసర వన్యప్రాణుల ప్రాధాన్యతను దృష్టిలో ఉంచుకుని, సాంకేతిక నిబంధనల ప్రకారం పూర్తి చేయాలని అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఎఫ్ ఆర్ ఓ ఆసిఫాబాద్ గోవింద్ చంద్ సర్దార్, ఎఫ్ఎస్ఓ సతీష్ కుమార్, ఎఫ్బిఓ ఎస్కే షాహిద్, ఎఫ్బిఓ వై ఉమారాణి తదితర అధికారులు కూడా పాల్గొన్నారు. అధికారులు ఈ ఎకో-బ్రిడ్జి పర్యావరణ అనుకూలతను కాపాడుతూ, వన్యప్రాణుల మరియు స్థానిక పరిసరాలకు ఎలాంటి ప్రతికూల ప్రభావం రాకుండా పూర్తి చేయాలని సూచించారు. వైశాల్యపూర్ణ పరిశీలన, సమగ్ర నిర్ణయాలతో పని వేగవంతం చేయడం ద్వారా ఈ బ్రిడ్జి నిర్మాణం త్వరలో పూర్తవుతుందని అధికారులు ఆశాభావం వ్యక్తం చేశారు



# కాంగ్రెస్ అభ్యర్థి విజయం సాధించేందుకు ఐఎన్టియుసి నాయకులు కట్టుబడి ఉన్నారు

**✦ టిఎస్ కనీస వేతన సలహా మండలి చైర్మన్, ఐఎన్టియుసి సెక్రటరీ జనరల్ బి. జనక్ ప్రసాద్**

**✦ జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న ఐఎన్టియుసి నాయకులు**

**మంచిర్యాల ,7,నవంబర్ (ప్రజాజ్యోతి ):** కాంగ్రెస్ అభ్యర్థి విజయం సాధించేందుకు ఐఎన్టియుసి నాయకులు కట్టుబడి ఉన్నారని తెలంగాణ రాష్ట్ర కనీస వేతన సలహా మండలి చైర్మన్, ఐఎన్టియుసి సెక్రటరీ జనరల్ బి. జనక్ ప్రసాద్ అన్నారు .జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల ప్రచారంలో భాగంగా, కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నవీన్ యాదవ్ కు మద్దతుగా శుక్రవారం నిర్వహించిన ప్రచార కార్యక్రమంలో, తెలంగాణ రాష్ట్ర ఐటీ మరియు పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు, రామగుండం నియోజకవర్గ శాసన సభ్యులు రాజ్ ఠాకూర్ మక్కన్ సింగ్ లతో కలిసి, తెలంగాణ రాష్ట్ర కనీస వేతన సలహా మండలి చైర్మన్, ఐఎన్టియుసి సెక్రటరీ జనరల్ బి. జనక్ ప్రసాద్ , మంచిర్యాల జిల్లా ఐఎన్టియుసి నాయకులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా, జనక్ ప్రసాద్ మాట్లాడుతూ, ప్రజల ఆకాంక్షలను నెరవేర్చే ప్రజాస్వామ్య ప్రభుత్వం కోసం కాంగ్రెస్ పార్టీకి సమగ్ర మద్దతు అందించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఐఎన్టియుసి కేంద్ర నాయకులు త్యాగరాజన్, కాంపెల్లి సమ్మయ్య, జెట్టి శంకర్ రావు, వికాస్ కుమార్ యాదవ్, సదానందం, రవీందర్ రెడ్డి, టైసన్ శ్రీనివాస్, మనోజ్ కుమార్, రాపర్తి శ్రీనివాస్, దేవి భూమయ్య, కుమార్, వెంకటేష్ పాల్గొన్నారు.

# మోక్షిత డ్యాన్స్ అకాడమీ సేవా సమితి సౌజన్యంతో నేషనల్ లెవెల్ అవార్డుల పురస్కారాల కొరకు



**సిర్పూర్ (టి) అక్టోబర్ 7, ప్రజా జ్యోతి న్యూస్:** కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా సిర్పూర్(టి) నియోజకవర్గంలోని సిర్పూర్ కాగజ్నగర్ మండలానికి చెందిన మోక్షిత అకాడమీ డ్యాన్స్ ప్రధాన కార్యదర్శి డోంగ్రి సంతోష్ మాట్లాడుతూ!న్యూ ఇయర్ సందర్భంగా మోక్షిత డ్యాన్స్ అకాడమీమరియు సేవాసమితి సౌజన్యంలో నిర్వహిస్తున్న నేష నల్ లెవెల్ అవార్డుల పురస్కారా లు అవార్డ్స్ కార్యక్రమాలు నిర్వ హిస్తున్నామని భాషా సాంస్కృతిక శాఖ సంచాలకులు డాక్టర్. ఏనుగు నరసింహారెడ్డినీ వారి కార్యాలయంలో మర్యాద పూర్వ కంగా కలిసిన మోక్షిత డ్యాన్స్ అకాడమీ ప్రధాన కార్యదర్శి డోంగ్రి సంతోష్ న్యూ ఇయర్ సందర్భం గా మోక్షిత డ్యాన్స్ అకాడమీ సేవా సమితి సౌజన్యంతో నేషనల్ లెవెల్ అవార్డుల పురస్కారాల కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని భాష సంస్కృతిక శాఖ పెంచాలని డాక్టర్ ఏనుగు నరసింహారెడ్డి కు వివరించారు.సానుకూలంగా స్పందించిన భాష సంస్కృతిక శాఖ సంచాలకులు డాక్టర్ ఏనుగు నరసింహారెడ్డి మాట్లాడుతూ! మోక్షిత డ్యాన్స్ అకడమి ప్రధాన కార్యదర్శి డోంగ్రి సంతోష్ ను అభినందించి శుభాకాంక్షలు తెలిపారు. ఇలాంటి కార్యక్రమాలు మరెన్నో చేయాలని ప్రోత్సహిం చారు. దానికి ప్రభుత్వం తరుపున కూడా ప్రోత్సాహం అందించడానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు.

# వందేమాతరం గేయానికి నేటితో 150 ఏళ్లు పూర్తి

**చిన్నారులతో కలిసి వందేమాతరం ఆలపించిన అధికారులు**

**జైపూర్: నవంబర్ 7 (ప్రజా జ్యోతి):** వందే మాతరం గీతం రచించి 150 సంవత్సరాలు పూర్తి అయిన సందర్భంగా అధికారులు వందేమాతరం గీతాన్ని సామూహికంగా ఆలపించారు,జైపూర్ మండలంలోని గ్రామపంచాయతీ కార్యాలయంలో మండల పరిషత్ అభివృద్ధి అధికారి సత్యనారాయణ గౌడ్,మండల పంచాయతీ అధికారి శ్రీపతి బాపురావు, ఆధ్వర్యంలో చిన్నారులతో కలిసి అధికారులు వందేమాతరం గీతాన్ని ఆలపించారు,ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బంకిం చంద్రచటర్జీ రచించిన వందేమాతర గీతం స్వాతంత్ర్య పోరాటంలో ఉద్యమకారులకు స్ఫూర్తినిచ్చిందని పేర్కొన్నారు,దేశభక్తి గీతం ప్రజలను ఉత్తేజపరిచి, ఉద్యమింపచేసిన సంఘటన భారత దేశ స్వతంత్ర్యోద్యమంలో తప్ప మరో చోట ఎక్కడా సంభవించలేదు. భారతదేశ స్వతంత్ర్యోద్యమం ఒక నిర్ణాయక ఫలసిద్ధి దిశగాచైతన్యవంతమవుతున్నప్పుడు వందేమాతరం గీతం వేగాన్ని మరింత పెంచిందని అన్నారు,ఈ కార్యక్రమంలో ఏ పి ఓ బాలయ్య,ఈ సి,టి ఏ, లు మండల కార్యాలయం సిబ్బంది భాగ్యలక్ష్మి, సీనియర్ అసిస్టెంట్, మధులత, చిన్నారులు తదితరులు పాల్గొన్నారు.



# యావత్ భారతాన్ని ఏకం చేసిన "వందేమాతరం"



జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) పి. చంద్రయ్య



**మంచిర్యాల ప్రతినిధి నవంబర్ 7 ప్రజా జ్యోతి:** యావత్ భారతాన్ని ఏకం చేసి భారతీయులందరిలో స్వాతంత్ర కాంక్షను రగిలించిన గీతం "వందేమాతరం" అని జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) పి. చంద్రయ్య అన్నారు. వందేమాతర గేయం రచించి 150 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా శుక్రవారం జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయం ఆవరణలో సామూహిక గీతాలాపన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ భారతదేశ స్వాతంత్ర ఉద్యమంలో భాగంగా బంకిం చంద్ర చటర్జీ రచించిన వందేమాతర గీతం 150 సంవత్సరాలు పూర్తి చేసుకుందని, స్వాతంత్ర సమరంలోభారతీయులందరినీ ఏకం చేసిందని తెలిపారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు సామూహిక గీతాలాపన కార్యక్రమాన్ని చేపట్టడం జరిగిందని, జిల్లాలోని అన్ని ప్రభుత్వ కార్యాలయాలు, అన్ని ప్రభుత్వ/ స్థానిక సంస్థల/ ఎయిడెడ్/ ప్రభుత్వ గుర్తింపు పొందిన ప్రైవేట్ పాఠశాలలలో సామూహిక గీతాలాపన కార్యక్రమం నిర్వహించడం జరిగిందని తెలిపారు.ఈ కార్యక్రమంలో వివిధ శాఖల జిల్లా అధికారులు, కలెక్టరేట్ ఎ.ఓ. పిన్న రాజేశ్వర్, కలెక్టరేట్ సిబ్బంది, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# సింగరేణి ఉద్యోగుల వారసులకు శుభవార్త !!!!



**మంచిర్యాల ,7,నవంబర్ (ప్రజాజ్యోతి ):** ఐఎన్టీయూసీ సెక్రటరీ జనరల్ బి జనక ప్రసాద్ కృషి ఫలితంగా సింగరేణిలో మెడికల్ పూర్తిచేసి ఇప్పటివరకు నియామక పత్రాలు పొందని దాదాపు 473 మంది డిపెండెంట్ వారసులైన అభ్యర్థులకు ఈనెల 12న డిప్యూటీ సీఎం బట్టి విక్రమార్క నియామక పత్రాలు అందజేయనున్నారు. ఈ విషయాన్ని యూనియన్ సెక్రటరీ జనరల్ జనగాప్రసాద్ తెలిపారు. సింగరేణిలో కారుణ్య నియామకాల్లో అన్ని అంశాలను పూర్తిచేసుకుని ఉద్యోగం పత్రాల కోసం ఎదురుచూస్తున్న కార్మిక కుటుంబాలకు న్యాయం జరుగుతుందని ఆయన తెలిపారు. సింగరేణి కార్మిక కారుణ్య వారసుల కార్మిక కుటుంబాలకు ఐఎన్టీసీ శుభవార్త తెలిపింది ఈనెల 12న కారుణ్య నియామక పత్రాలను కార్మిక వారసులకు అందజేయనున్నారు.. సింగరేణిలో మెడికల్ ఇన్ వాల్యుడేషన్ ద్వారా అన్ఫిట్ అయిన సింగరేణి ఉద్యోగుల వారసుల పిల్లలు మెడికల్ ఇతర నిబంధనలను పూర్తిచేసుకుని ఉద్యోగం కోసం ఎదురుచూస్తున్నారు. గత కొన్ని నెలలుగా వీరికి నియామక పత్రాలు సింగరేణి యాజమాన్యం అందించలేదు. దాంతో ఆందోళనకు గురి అవుతూ గత కొన్ని నెలలుగా నియామక పత్రాలు కోసం ఎదురుచూస్తున్నారు. సింగరేణి యాజమాన్యం వివిధ పరిపాలన కారణాలతో సంవత్సరాలుగా పెండింగ్ పెట్టిన ఈ నియామకాల పత్రాలు జారీ కోసం వారసులు ఎన్నో మార్లు సింగరేణి సంబంధిత అధికారులకు మొరపెట్టుకున్నా కూడా సింగరేణి వారసులను ఈ విషయం లో పట్టించుకోకపోవడంపై విమర్శలు తలెత్తాయి. ఈ నేపథ్యంలో తెలంగాణ రాష్ట్ర కనీస వేతనాల సలహా మండలి చైర్మన్ ఐఎన్టియుసి సెక్రెటరీ జనరల్ బి జనక ప్రసాద్ ప్రత్యేక చొరవ తీసుకొని ప్రభుత్వంతో చర్చించారు. ఆయన కృషి ఫలితంగా సింగరేణిలో మెడికల్ పూర్తి చేసుకుని ఇప్పటివరకు నియామక పత్రాలు పొందని దాదాపు 473 మంది సింగరేణి వారసుల కారుణ్య అభ్యర్థులకు ఈనెల 12న నియామక పత్రాలను అందజేయదానికి మార్గం సుగమం అయింది . ఈ నియామక పత్రాలను రాష్ట్ర ఉపముఖ్యమంత్రి బట్టి విక్రమార్క చేతుల మీదుగా నిర్వహించనున్నట్లు ఐఎన్టీయూసీ నేతలు స్పష్టం చేశారు. తమ నేత సెక్రటరీ జనరల్ ప్రసాద్ నిరంతరం యాజమాన్యం, ప్రభుత్వంపై ఒత్తిడి తెచ్చిన ఫలితంగా ఈ చారిత్రాత్మక నిర్ణయం తీసుకున్నట్లు ఐఎన్టియుసి నేతలు ఈ సందర్భంగా తెలిపారు. తమ యూనియన్ నేతృతంలోని ఈ విజయం కార్మికుల సంక్షేమ పట్ల, కాంగ్రెస్ ప్రభుత్వం పట్ల మరోసారి నిరూపిస్తుందని యూనియన్ నాయకులు ఈ సందర్భంగా వారి సంతోషాన్ని వ్యక్తం చేశారు.

# తీయ గేయం 'వందేమాతరానికి' 150 సంవత్సరాలు



**మంచిర్యాల ,7,నవంబర్ (ప్రజాజ్యోతి ):** వందేమాతరం గీతం మాతృభూమిని బలం, శ్రేయస్సు, దైవత్వానికి ప్రతీకగా మార్చిందని, భరత జాతి బానిసత్వ విముక్తి , జనజాగృతి గీతం ,వందేమాతరం అని రామగుండం పోలీస్ కమీషనర్ అంబర్ కిషోర్ ఝా ఐపిఎస్.,కొనియాడారు . రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు శుక్రవారం వందేమాతర గీతాలాపన కార్యక్రమాన్ని రామగుండము పోలీస్ కమీషనరేట్ లో ఘనంగా నిర్వహించారు . ఈ కార్యక్రమానికి పోలీస్ కమీషనర్ అంబర్ కిషోర్ ఝా హాజరై అధికారులు, సిబ్బంది తో కలిసి వందేమాతరం సామూహిక గీతాలాపన చేశారు . ఈ సందర్భంగా సిపి మాట్లాడుతూ, జాతీయ సమైక్యత, ఆత్మగౌరవాన్ని పెంపొందించిందిని, తర్వాత కొద్ది కాలంలో ఇది దేశభక్తికి శాశ్వత చిహ్నంగా మారిందని, మన గర్వం, గౌరవం, ఉమ్మడి గుర్తింపును పెంపొందిస్తూ మనందరికీ ఐక్యం చేస్తున్న జాతీయ గేయాన్ని గౌరవించేందుకు.. దేశభక్తి, కృతజ్ఞతకు సమష్టి ప్రతీకగా ఈ కార్యక్రమాలలో దేశ ప్రజలందరూ పెద్ద సంఖ్యలో పాల్గొనాలని కోరారు. భారతదేశ స్వాతంత్ర్య ఉద్యమానికి స్ఫూర్తినిచ్చి ఇప్పటికీ జాతీయ గౌరవాన్ని, ఐక్యతను పెంపొందిస్తున్న బంకించంద్ర చటర్జీ రచించిన ఈ అద్భుతమైన వందేమాతర గీతం 150 వసంతాలు పూర్తి చేసుకున్న సందర్భంగా భారత్ భారీ సామాజిక, సాంస్కృతిక, రాజకీయ మార్పులకు లోనవుతున్న కాలంలో జాతీయ గుర్తింపు భావన, వలస పాలనపై ప్రతిఘటన పెరుగుతున్న ఆ కాలంలో వందేమాతరం గీతం మాతృభూమిని బలం, శ్రేయస్సు, దైవత్వానికి ప్రతీకగా మార్చిందనన్నారు .ఈ కార్యక్రమములో అడిషనల్ డీసీపీ అడ్మిన్ శ్రీనివాస్, ఏ ఆర్ ఏసీపీ ప్రతాప్, ఆర్ ఐ లు వామన మూర్తి, మల్లేశం, సూపరిండెంట్స్ ఇంద్రసేనారెడ్డి, సందీప్,సంధ్య, వివిధ వింగ్స్ ఇన్స్పెక్టర్ లు, ఎసఐ లు, ఆర్ ఐ లు శ్రీనివాస్, వామన మూర్తి, మల్లేశం, సిసి హరీష్, సీపీఓ సిబ్బంది, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.




# విద్యార్థులతో ఇండియా పదాల అలంకరణ

**మంచిర్యాల ,7,నవంబర్ (ప్రజాజ్యోతి ):** సృష్టి ఇంగ్లీష్ మీడియం స్కూల్ లో 150 వ వందేమాతర వేడుకలలో భాగం గా శుక్రవారం విద్యార్థులతో ఇండియా అనే పదాల అలంకరణ లో ప్రదర్శన ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కరెస్పాడెంట్ అంబాల రాజ్ కుమార్,టీచర్లు రజిత ,బోనగిరి రమాదేవి, సౌందర్య , శిరీష,స్వరూప , విద్యా తదితరులు పాల్గొన్నారు

# శిక్షణను సద్వినియోగం చేసుకోవాలి

**జిల్లా సంక్షేమ శాఖ అధికారి ఆడెపు భాస్కర్**



**కొమరం భీం జిల్లా ప్రతినిధి నవంబర్ 07 ప్రజా జ్యోతి:** కొమురం భీమ్ ఆసిఫాబాద్ జిల్లాలోని ఆసిఫాబాద్ డివిజన్ లోని సిబ్బందికి అందిస్తున్న శిక్షణను సద్వినియోగం చేసుకోవాలని జిల్లా మహిళ శిశు సంక్షేమ శాఖ అధికారి ఆడెపు భాస్కర్ అన్నారు. కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లాలోని ఆసిఫాబాద్ మండలం లోని రైతు వేదికలో మహిళా శిశు సంక్షేమ శాఖ, యూనిసెఫ్ సంయుక్త ఆధ్వర్యంలో ఆసిఫాబాద్ డివిజన్ లోని ఐసిడిఎస్, వైద్య సిబ్బందికి ఏర్పాటు చేసిన ఎస్ ఎస్ ఎఫ్ పి రీ-ఓరియంటేషన్ శిక్షణ తరగతులకు జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి సీతారాం, యూనిసెఫ్ హైదరాబాద్ బృందం జిల్లా కన్సల్టెంట్ బాలాజీ లతో కలిసి హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా సంక్షేమ శాఖ అధికారి మాట్లాడుతూ శిశు, మాతృ పోషణ, ఐ వై సి ఎఫ్ మార్గదర్శకాలు, పోషకాహార లోప నివారణ చర్యలు, పిల్లల పోషకాభివృద్ధి అంశాలపై సమగ్ర అవగాహన కల్పించడం జరుగుతుందని తెలిపారు. తల్లిపాల ప్రాముఖ్యత, వయసుకు అనుగుణమైన ఆహారం, సూక్ష్మ పోషకాలు, పిల్లల వృద్ధి పర్యవేక్షణపై నిపుణుల ద్వారా వివరించడం జరిగిందని తెలిపారు. శిక్షణలో నేర్చుకున్న అంశాలను క్షేత్రస్థాయిలో అమలు చేస్తూ లక్ష్యాలను సాధించాలని, మాత శిశు సంక్షేమం దిశగా సమిష్టిగా కృషి చేయాలని తెలిపారు కార్యక్రమంలో సాంకేతిక సహాయకులు ప్రవీణ్, నరేష్, సంబంధిత అధికారులు పాల్గొన్నారు

# నేడు మంచిర్యాలలో విద్యుత్ సరఫరా లో అంతరాయం

**ఏ. ఈ. మల్లేష్**

**మంచిర్యాల ,7,నవంబర్ (ప్రజాజ్యోతి ):** మంచిర్యాలలో నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందని ఏ. ఈ. మల్లేష్ ఒక ప్రకటనలో తెలిపారు. రాంనగర్ లోని సబ్ స్టేషన్ లో మరమ్మత్తుల కారణంగా నేడు ఉదయం 9 నుంచి 11 గంటల వరకు రాంనగర్, ఐ బి , మార్కెట్ ఏరియా, పాత మంచిర్యాల, రెడ్డి కాలనీ, గో సేవా మండల్, కాలేజ్ రోడ్డు ప్రాంతాల్లో విద్యుత్ సరఫరా ఉండదని ఆయన తెలిపారు. విద్యుత్ వినియోగ దారులు ఈ విద్యుత్ అంతరాయానికి సహకరించాలని ఆయన కోరారు.



# తెగిన చెరువు తూము..



- వృధాగా పోతున్న నీరు
- సమాచారం అందించినా స్పందించని అధికారులు
- ఆందోళనలో అన్నదాతలు

**చెన్నూర్ నవంబర్ 07(ప్రజాజ్యోతి):** చెన్నూరు మండలం ఆస్నాద్ గ్రామంలోని కోమల్ల కుంట చెరువు తూము తెగి గత మూడు రోజులుగా చెరువులో నీరు వృధాగా పోతున్నా అధికారులు స్పందించడం లేదనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. చెరువు నీరే ఆధారంగా చేసుకొని వందలాది ఎకరాల భూముల్లో రైతన్నలు పంటలు వేస్తుండగా, తూము తెగి నేడు చెరువులోని నీరు వృధాగా పోతుండగా రానున్న యాసంగి వేళ అట్టి భూములు భీడు బారే ప్రమాదం ఉన్నదని, ఇదే విషయాన్ని సంబంధిత అధికారులకు విన్నవించినా మూడు రోజులుగా వారు నిర్లక్ష్యం వహిస్తున్నారంటూ ఆస్నాద్ గ్రామస్తులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. చెరువులకు రక్షణ కల్పిస్తూ పంట పొలాలకు నీరందించే భాద్యతాయుతమైన విధులు నిర్వహిస్తున్న అధికారులు చెరువు తూము తెగి నీరు పోతున్నప్పటికి స్పందించకపోవడం సిగ్గుచేటని, ఇప్పటికైనా నిద్రావస్థను వీడి చెరువు తూముకు మరమ్మత్తులు నిర్వహించి చెరువులో నీటిని వృధా కాకుండా చూడాలని రైతులు డిమాండ్ చేస్తున్నారు.

## అనారోగ్యంతో మహిళ మృతి..



**మందమర్రి, నవంబర్ 07(ప్రజాజ్యోతి):** మందమర్రి పట్టణంలోని అంగడి బజార్ ప్రాంతానికి చెందిన గుడికందుల పద్మ అనారోగ్యంతో గురువారం రాత్రి మృతి చెందరు. పట్టణ ఎస్సై రాజశేఖర్ తెలిపిన వివరాల మేరకు హనుమకొండ జిల్లా ధర్మసాగర్ మండలం సాయిపేట గ్రామానికి చెందిన రాజుతో ఏడేళ్ల క్రితం పద్మకు వివాహం జరిగిందని అన్నారు. తీవ్ర అనారోగ్యంతో బాధపడుతున్న పద్మను చూసుకోవడానికి హనుమకొండలో ఎవరు లేరని గత వారం మందమర్రి లోని పద్మ పుట్టింటికి తీసుకువచ్చి వదిలి రాజు వెళ్ళిపోయారు అని అన్నారు. తీవ్ర అనారోగ్యంతో ఉన్న పద్మను కుటుంబ సభ్యులు గురువారం రాత్రి జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రికి తరలించినట్లు చికిత్స పొందుతూ పద్మ కన్నుమూసినట్లు తెలిపారు. మృతురాలి సోదరుడు రాచర్ల సదానందం ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి మండల తహసిల్దార్ సతీష్ కుమార్ సమక్షంలో శవ పంచనామా చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై రాజశేఖర్ తెలిపారు.

## పోరాట స్ఫూర్తి గీతం వందేమాతరం - తుంగపిండి రాజలింగు..



**మందమర్రి, నవంబర్ 07(ప్రజాజ్యోతి):** మందమర్రి యావత్ భారతాన్ని ఒక్కటి చేసి భారతీయులందరినీ కూడా ఒక్కతాటిపై నడిపించి స్వాతంత్ర కాంక్షను రగిలించిన టువంటి గీతమే వందేమాతరం అని పట్టణ మున్సిపల్ కమిషనర్ తుంగపిండి రాజలింగు అన్నారు. వందేమాతరం గీతానికి 150 ఏళ్లు నిండిన సందర్భంగా శుక్రవారం పట్టణ మున్సిపల్ కార్యాలయంలో వందేమాతరం గీతా ఆలాపన కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మున్సిపల్ కమిషనర్ తుంగపిండి రాజలింగు మాట్లాడుతు స్వాతంత్ర్య పోరాట స్ఫూర్తి గీతం ఉద్యమానికి మనోబలం తెచ్చిన శబ్ద తరంగం వందేమాతరం అని నేటితో 150 వసంతాలు పూర్తి చేసుకున్నాయి అని అన్నారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ అధికారి పి. కృష్ణ ప్రసాద్, మున్సిపల్ అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ టి. వినీత్, జూనియర్ అసిస్టెంట్లు బి. ప్రదీప్ కుమార్, వినయ్ శామ్యూల్, ఎలక్ట్రిషన్ ఎం. కుమారస్వామి, వార్డు ఆఫీసర్లు, బిల్ కలెక్టర్లు, ఎన్విరాన్మెంటల్ ఇంజనీర్ ఎం.గోపికృష్ణ, డేటా ప్రాసెసింగ్ ఆఫీసర్ బి.శ్యాంబాబు ఇతర మున్సిపల్ సిబ్బంది మరియు ఆయుర్వేద వైద్య సిబ్బంది సహా హాజరై సామూహిక వందేమాతరం గీతాలాపన వేడుకలలో పాల్గొన్నారు.



## బాలికల గురుకులంలో విద్యుత్ సమస్య తీవ్రం

### సోలార్ విద్యుత్ ఏర్పాటు చేయాలని డిసిసికి వినతి

**ఆసిఫాబాద్ నవంబర్ 07 ప్రజా జ్యోతి:** ఆసిఫాబాద్ జిల్లా కేంద్రం లోనీ బాబాపూర్‌లో గల మహాత్మ జ్యోతిరావు పూలే బాలికల గురుకుల పాఠశాలలో విద్యుత్ సమస్య తీవ్రంగా ఉందని, సోలార్ విద్యుత్ వ్యవస్థ ఏర్పాటు చేయాలని పాఠశాల ప్రిన్సిపాల్ సుకన్య కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు కొక్కిరాల విశ్వప్రసాద్‌రావుకు శుక్రవారం వినతిపత్రం సమర్పించారు. ప్రిన్సిపాల్ మాట్లాడుతూ విద్యార్థులు రాత్రి స్టడీ సమయాల్లో తరచూ విద్యుత్ నిలిచిపోవడంతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. బాలికల పాఠశాల కావడంతో రాత్రివేళల్లో కరెంట్ లేకపోతే భయాందోళన నెలకొంటోందని, విద్యార్థుల భద్రతను దృష్టిలో ఉంచుకొని సోలార్ విద్యుత్ వ్యవస్థకు నిధులు కేటాయించేలా చర్యలు తీసుకోవాలని డిసిసీ అధ్యక్షుడిని కోరారు. డిసిసీ అధ్యక్షుడు విశ్వప్రసాద్‌రావు ఈ అంశాన్ని పరిశీలించి తగిన సహకారం అందిస్తామని హామీ ఇచ్చారు

## తెలంగాణ ఎరుకల ప్రజాసమితి మంచిర్యాల జిల్లా కమిటీ దీక్ష



**మంచిర్యాల ,7,నవంబర్ (ప్రజాజ్యోతి ):** తెలంగాణ ఎరుకల ప్రజాసమితి మంచిర్యాల జిల్లా కమిటీ ఆధ్వర్యంలో మంచిర్యాలలో దీక్ష కార్యక్రమాన్ని చేపట్టారు . వారి సమస్యలను తెలంగాణ రాష్ట్ర ఎస్సి,ఎస్టీ కమిషన్ దృష్టికి తెలియజేయగా శుక్రవారం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో మంచిర్యాల కలెక్టరెట్ ఎదురుగా చేపట్టిన దీక్ష శిబిరాన్ని సందర్శించి వారి సమస్యలు,డిమాండ్లను ప్రభుత్వం దృష్టికీ తీసుకెళ్లి పరిష్కారం అయ్యేలా చొరవ చూపుతానని తెలియజేసి హామీ ఇచ్చారు . ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర ఎస్సి,ఎస్టీ కమిషన్ సభ్యులు రేణికుంట్ల ప్రవీణ్ వారికి నిమ్మరసం ఇచ్చి దీక్షను విరమింపజేశారు .



# విజయవంతంగా కొనసాగుతున్న డిజిటల్ లైవ్ సర్టిఫికెట్ ( డిఎల్సి ) జీవన్ ప్రమాణ్ రెన్యువల్ ప్రోగ్రాం కు భారీ స్పందన

**పెద్ద ఎత్తున హాజరు అవుతున్న సింగరేణి పెన్షన్ దారులు**

మంచిర్యాల ,7,నవంబర్ (ప్రజాజ్యోతి ): ప్రతి ఏడాది నవంబర్ నెలలో ప్రతినెల బొగ్గు పెన్షన్ పొందడానికి డిజిటల్ లైవ్ సర్టిఫికెట్ ( డిఎల్ సి ) జీవన్ ప్రమాణ్ లో రెన్యువల్ చేయించుకోవాలనే స్పెషల్ డ్రైవ్ ప్రోగ్రాం అనగా అవగాహన కార్యక్రమం కోల్ మైన్స్ ప్రావిడెంట్ ఫండ్ ( సీఎంపిఎఫ్) గోదావరిఖని ప్రాంతీయ రీజనల్ కమిషనర్ హరి పచౌరి ఆధ్వర్యం లో విజవంతంగా కొనసాగుతున్నది . వేలాది మంది సింగరేణి విశ్రాంత ఉద్యోగులు డిజిటల్ లైవ్ సర్టిఫికెట్ ( డిఎల్సి ) జీవన్ ప్రమాణ్ లో రెన్యువల్ చేయించుకుంటున్నారు . కేంద్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు ప్రతి సింగరేణి విశ్రాంత ఉద్యోగి ప్రతినెల బొగ్గు పెన్షన్ పొందడానికి డిజిటల్ లైవ్ సర్టిఫికెట్ ( డి ఎల్ సి ) జీవన్ ప్రమాణ్ లో రెన్యువల్ చేయించుకోవాలని కోల్ మైన్స్ ప్రావిడెంట్ ఫండ్ ( సీఎం పి ఎఫ్) గోదావరిఖని ప్రాంతీయ రీజనల్ కమిషనర్ హరి పచౌరి, డిప్యూటీ కమిషనర్ గోవర్ధన్ లు విశ్రాంత ఉద్యోగులకు సూచించారు. ప్రతి ఏడాది నవంబర్ నెలలో పంపించే డిజిటల్ సాయి లైవ్ సర్టిఫికెట్ ను బొగ్గు విశ్రాంత కార్మికులు జీవన్ ప్రమాన్ ప్రమాణ్ పోర్టల్ ద్వారా పంపిస్తుంటారు. అందులో భాగంగా కాల్ మైన్స్ ప్రావిడెంట్ , గోదావరిఖని ప్రాంతీయ కమిషనర్ హరి పచౌరి ఆధ్వర్యంలో ఈనెల 3 నుంచి ఎ నెల 28 వరకు డిజిటల్ లైఫ్ సర్టిఫికెట్ సబ్మిట్ చేయడానికి, అవగాహన కలిగేల స్పెషల్ డ్రైవ్ శిబిరాలను ఏర్పాటు చేశారు. అవి విజయవంతంగా కొనసాగుతున్నాయి. ఇప్పటికే వందలాది మంది విశ్రాంత ఉద్యోగులు తాము నివసించే ప్రాంతాల్లో ఉన్న మీసేవ కేంద్రాలు, ఇంటర్నెట్ సెంటర్ ఆపరేటర్ దగ్గర జీవన్ ప్రమాన్ ప్రమాణ్ పోర్టల్ ద్వారా లైవ్ సర్టిఫికెట్లు సమర్పిస్తున్నారు. అదేవిధంగా గోదావరిఖనిలోని కోల్ మైన్స్ ప్రావిడెంట్ ఫండ్ కార్యాలయంలో కూడా ఈ డిజిటల్ లైవ్ సర్టిఫికెట్ స్పెషల్ డ్రైవ్ శిబిరాన్ని ఏర్పాటు చేసి అక్కడి కార్యాలయానికి వస్తున్న సింగరేణి విశ్రాంత



ఉద్యోగులకు జీవన్ జీవన్ ప్రమాన్ ప్రమాణ్ పోర్టల్ ద్వారా మొబైల్ లో ఎలా చేసుకోవాలో , తప్పుగా సబ్మిట్ చేయకుండా చూసుకోవాలో వారికి అవగాహన కల్పిస్తూ, లైఫ్ సర్టిఫికెట్ లను పోర్టల్ ద్వారా పంపిస్తూ సింగరేణి విశ్రాంత ఉద్యోగులైన పెన్షన్ దారులకు గోదావరిఖని కోల్ మైన్స్ ప్రావిడెంట్ ఫండ్ కార్యాలయ సిబ్బంది సహకరిస్తున్నారు. అందుకోసం కొంతమంది అక్కడి సీఎం పిఎఫ్ కార్యాలయ సిబ్బంది ఆండ్రాయిడ్ మొబైల్ ద్వారా జీవన్ ప్రమాణ్ లో విశ్రాంత కార్మికుల పెన్షన్ డిఎల్ సి ని పంపిస్తున్నారు. ఇక్కడ కార్యాలయంలో స్పెషల్ డ్రైవ్ కార్యక్రమం ద్వారా తప్పులు జరగకుండా, తప్పుగా పోర్టల్ లో సబ్మిట్ చేయకుండా తమ వివరాలను పంపించి తమకు రెగ్యులర్ గ పెన్షన్ వచ్చేలా చేస్తున్నందుకు ఇకముందు భవిష్యత్తులో తామే స్వయంగా జీవన్ ప్రమాణ పోర్టల్ ద్వారా పంపించడానికి అవగాహన కల్పిస్తున్నందుకు విశ్రాంత ఉద్యోగులు సంతోషాన్ని వ్యక్తం చేశారు సీఎంపిఎఫ్ కార్యాలయ సిబ్బందికి అలాగే ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేసిన కమిషనర్ హరి పచౌరికి వారు కృతజ్ఞతలు తెలిపారు. సీఎం పిఎఫ్ కార్యాలయము గోదావరిఖని పరిధి లో ఉన్న రామగుండం, భూపాల్ పల్లి, బెల్లంపల్లి, శ్రీరాంపూర్, మందమర్రి , ఏరియాలో కూడా ఈ నెలాఖరు వరకు ఆయా ప్రాంతాల్లో నిర్ణయించిన ఒక్క తేదీలో ఈ నెల వరకు డిజిటల్ లైఫ్ సర్టిఫికెట్ సబ్మిట్ ప్రోగ్రాం కొనసాగను ఉన్నది.

# యావత్ భారతాన్ని ఏకం చేసిన వందేమాతరం

నస్పూర్, నవంబర్7, ప్రజా జ్యోతి: యావత్ భారతాన్ని ఏకం చేసి భారతీయులందరిలో స్వాతంత్ర కాంక్షను రగిలించిన గీతం వందేమాతరం అని జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) పి. చంద్రయ్య అన్నారు. వందేమాతర గేయం రచించి 150 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా శు క్రవారం కలెక్టరేట్ భవన సముదాయం ఆవరణలో




సామూహిక గీతాలాపన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ, భారతదేశ స్వాతంత్ర ఉద్యమంలో బంకిం చంద్ర చటర్జీ రచించిన వందేమాతర గీతం 150 సంవత్సరాలు పూర్తి చేసుకుందని, స్వాతంత్ర సమరంలో భారతీయులందరినీ ఏకం చేసిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల జిల్లా అధికారులు, కలెక్టరేట్ ఏఓ పిన్న రాజేశ్వర్, కలెక్టరేట్ సిబ్బంది, అధికారులు తదితరులు పాల్గొన్నారు. శ్రీరాంపూర్ జీఎం ఆఫీసులో.... శ్రీరాంపూర్ జీఎం ఆఫీసులో డిజీఎం(పి) అనిల్ కుమార్ అధ్వర్యంలో సామూహిక జాతీయ గీతాలాపన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా జీఎం మునిగంటి శ్రీనివాస్ మాట్లాడుతూ, భారతదేశం ప్రధాన సామాజిక, సాంస్కృతిక, రాజకీయ మార్పులకు లోనయిందని, జాతీయ గుర్తింపు, పాలనకు ప్రతిఘటన యొక్క స్పృహ పెరుగిందని, బలం, శ్రేయస్సు, దైవత్వం యొక్క స్వరూపంగా మాతృభూమిని ప్రార్థించే ఈ పాట, భారతదేశం యొక్క ఐక్యత, ఆత్మగౌరవం యొక్క మేల్కొలుపు స్ఫూర్తికి కవితాత్మక వ్యక్తీకరణను ఇచ్చిందన్నారు. ఈ కార్యక్రమంలో ఆఫీసర్లు, జీఎం ఆఫీసు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు. నస్పూర్ ప్రెస్ క్లబ్ లో..... మంచిర్యాల జిల్లాలోని నస్పూర్ ప్రెస్ క్లబ్ లో వందేమాతరం జాతీయ గీతాలాపన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా అధ్యక్షులు బూపతి రవి మాట్లాడుతూ, భారతదేశ స్వాతంత్ర్య ఉద్యమానికి స్ఫూర్తినిచ్చి ఇప్పటికి జాతీయ గౌరవాన్ని, ఐక్యతను పెంపొందిస్తున్న గీతం వందేమాతర గీతమన్నారు. ఈ కార్యక్రమంలో గౌరవ అధ్యక్షులు రాజేశం, జనరల్ సెక్రటరీ శ్రీనివాస్, ఉపాధ్యక్షులు శ్రీపతి రాములు, రామకృష్ణ , ప్రెస్ క్లబ్ సభ్యులు పాల్గొన్నారు.

# నేడు సీఎం రేవంత్ రెడ్డి జన్మదిన వేడుకలు ఘనంగా..

వాంకిడి,నవంబర్ 07(ప్రజాజ్యోతి ): వాంకిడి మండలం తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి గారిని జన్మదినం నిర్వహించాలని కాంగ్రెస్ పార్టీ వాంకిడి మండల అధ్యక్షులు గుర్నులే నారాయణ పిలుపునిచ్చారు. నేడు శనివారం రోజున ఉదయం: 12గంటలకు కాంగ్రెస్ పార్టీ కారాయల లో ఈ సందర్భంగా మండలంలోని కాంగ్రెస్ కార్యకర్తలు, అభిమానులు



పెద్ద ఎత్తున పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆయన కోరారు. గుర్నులే నారాయణ మాట్లాడుతూ,తెలంగాణ రాష్ట్రముఖ్యమంత్రి అభివృద్ధికి సీఎం రేవంత్ రెడ్డి నిరంతరం కృషి చేస్తున్నారని, ప్రజల సంక్షేమమే ఆయన లక్ష్యమని అన్నారు. జన్మదిన వేడుకల సందర్భంగా అరటి పండ్లు పంపిణీ, చెట్ల నాటకం, వంటి సేవాభావం కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు తెలిపారు. జిల్లా, మండల స్థాయి నాయకులు, కార్యకర్తలు ఈ వేడుకలకు హాజరైన సీఎం రేవంత్ రెడ్డి గారికి జన్మదిన శు భాకాంక్షలు తెలియజేయాలని గుర్నులే నారాయణ పిలుపునిచ్చారు.

# రాజీవ్ నగర్ సబ్ స్టేషన్ పరిధిలో నేడు విద్యుత్ ఉండదు

మంచిర్యాల, 7, నవంబర్ ( ప్రజా జ్యోతి): మంచిర్యాలలోని రాజీవ్ నగర్ సబ్ స్టేషన్ పరిధిలో నేడు విద్యుత్ సరఫరా ఉండదని సబ్ స్టేషన్ ఏఈ ఒక ప్రకటనలో శుక్రవారం తెలిపారు. ఈ ప్రాంత వినియోగదారులు సహకరించాలని నేడు ఉదయం 8 నుంచి 10:30 గంటల వరకు విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందని, రాజీవ్ నగర్ సబ్ స్టేషన్ లో మరమ్మత్తుల కారణంగా, లైన్లలో మరమ్మత్తుల కారణంగా ఈ క్రింది ప్రాంతాలలో విద్యుత్ సరఫరాలో అంతరాయం ఏర్పడుతుందన్నారు కావున వినియోగదారులు ఈ అంతరాయానికి సహకరించవలసిందిగా ఆయన కోరారు. ఈ సబ్ స్టేషన్ పరిధిలోని రాజీవ్ నగర్, దొర గారి పల్లి, గోపాల్ వాడ, సప్తగిరి కాలనీ, హమాలివాడ, ఈ సబ్ స్టేషన్ పరిధిలోనితిలక్ నగర్, అశోక రోడ్, సీతారామ కాలనీ, మసీదు వాడ, తిరుమలగిరి కాలనీ, సాయి కుంట, సూర్య నగర్, శ్రీ శ్రీ నగర్, ఆర్ఆర్ కాలనీ ప్రాంతాలలో విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందని, కావున వినియోగదారులు సహకరించవలసిందిగా కోరారు.

# ఎన్నికల ప్రచారంలో మంచిర్యాల బిజెపి నాయకులు

మంచిర్యాల, 7, నవంబర్ ( ప్రజా జ్యోతి): తెలంగాణ రాష్ట్ర బిజెపి పార్టీ ఉపాధ్యక్షులు రఘునాథ్ వెరబల్లి ఆదేశాల మేరకు జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో మంచిర్యాల జిల్లా నాయకులు



పాల్గొన్నారు. అసెంబ్లీ పరిధిలో, షేక్ పేట్ డివిజన్లో గల బూత్ నెంబర్ 14, సీతానగర్ కాలనీలో ఇంటింటి ప్రచారంలో భాగంగా పోల్ చిట్టీలు పంచి (పోల్ చిట్టి నమూనా మండల గ్రామ ప్రజలకు తెలియజేశారు. బిజెపి పార్టీ అభ్యర్థి లంకల దీపక్ రెడ్డి కమలం గుర్తుకు ఓటేయాలని అభ్యర్థించారు. ఈ ప్రచారం లో మంచిర్యాల జిల్లా కోటపల్లి మండల బిజెపి పార్టీ మాజీ అధ్యక్షులు మంత్రి రామయ్య, వేమనపల్లి మండల బిజెపి పార్టీ ప్రధాన కార్యదర్శి కొప్పుల చరణ్ రాజ్, స్థానిక సీతానగర్ కాలనీ నాయకులు రాజేష్, బాలకృష్ణ, మహేందర్ తదితరులు పాల్గొన్నారు.